## త్రాగునీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపాలి..

● ఎంపీడీఓలతో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సమీక్ష



**అవనిగడ్డ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** వేసవిలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపి త్రాగునీటి చెరువులు పూర్తి స్థాయిలో నింపాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో నియోజవర్గంలోని ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న రక్షిత మంచినీటి చెరువులన్నీ పూర్తిస్థాయిలో నింపాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు సమర్ధవంతమైన త్రాగునీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు అనువైన పనులపై సమీక్ష నిర్వహించారు. తక్షణ పరిష్కారాలు, శాశ్వత పరిష్కారాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజన్-2047 నియోజకవర్గ స్థాయి డాక్యుమెంట్ తయారీ, పీ-4 సర్వే, వసతి గృహాల మరమ్మత్తులపై చర్చించారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓలు డాక్టర్ ఎ.వి రమణ ,జీ.సుధాప్రవీణ్, జే.స్వర్ణభారతీ, మరియాదేవి, డీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

## మాతృ సంఘం పిఆర్టియు లో పెద్ద ఎత్తున చేరికలు



**విజయవాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు సమక్షంలో పిఆర్టియు సంఘంలోకి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు చేరారు. బుధవారం విజయ వాడలోని కేవెల్ రావు భవన్ లో జరిగిన కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మర్రి ప్రభాకర్, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ భాష, పెడన మండలం డి పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి సురయ్య సుల్తానా ,దుబ్బాక కార్తీక్ డెమొక్రటిక్ పిఆర్టియుకు రాజీనామా చేసి భేషరతుగా పిఆర్టియు లో చేరడం జరిగింది. వీరితోపాటు సుమారు 50 మంది కార్యకర్తలు పిఆర్టిలో సభ్యత్వం సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధనలు పిఆర్టియు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా పిఆర్టియు బలమైన సంఘం తనను గుణంగానే పిఆర్టియులో ఉపాధ్యాయుల చేరికలు పరంపరం కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేర్ నవాబ్ జాని సోలార్ రాఘవ రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి రాజశేఖర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు జికియా సుల్తానా, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొనకల్ల రమేష్ బాబు,గంటా సత్యం,యూసఫ్ ఖాన్, సీనియర్ కార్యకర్త సరికొండ సతీష్,మల్లికార్జున రావు ,కొత్త హరి శరన్,బాజాని తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్ కు 112 వినతులు 14 వినతులు పరిష్కారం



**కాకినాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు హాజరుకాగా సుమారు 112 వినతులు స్వీకరించారు. తక్షణమే పరిష్కరించ గలిగే 14 వినతులని పరిష్కరించటం జరిగింది. మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి, త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే తనయుడు ప్రొఫెషనల్ వింగ్ చైర్మన్ మోహన్ వర్మ,తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా,జిల్లా ప్రజా పరిషత్ ప్రతిపక్ష నేత తోట నవీన్,పార్టీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వర రావు, కాకినాడ సిటీ ప్రెసిడెంట్ మల్లిపూడి వీరు,మాజీ జడ్పీటీసీ నేత కాకర్ల చలపతి,మాజీ డిప్యూటీ మేయర్ అరిగేలా శ్రీనివాస్ (బున్నీ),చింతపల్లి అర్జున్,సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, అంకంరెడ్డి రాంనాయుడు,నాగిరెడ్డి బుజ్జి,న్యూటన్ ఆనంద్, టీడీపీ మండల అధ్యక్షులు రాందేవ్ సీతయ్యదొర,కాలా శ్రీను,చలపతి,శేషు అధిక సంఖ్యలో కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## వర్సిటీలో హాస్టల్స్ నిర్వహణపై వీసీ సమీక్ష



**రాజానగరం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ హాస్టల్స్ నిర్వహణపై హాస్టల్స్ సిబ్బందితో వీసీ ఆచార్య ప్రసన్న శ్రీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేసి మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే ఆశయాలతో విద్యార్థులు తల్లిదండ్రులను విడిచిపెట్టి హాస్టల్స్ లో చేరతారని అటువంటి విద్యార్థులను ఆదరించాల్సిన సిబ్బంది కటువుగా వ్యవహరించడం సబబు కాదన్నారు. విద్యార్థుల మూలంగానే హాస్టల్స్ నడుస్తున్నాయనే విషయాన్ని సిబ్బంది దృష్టిలో పెట్టుకుని పని చేయాలన్నారు. హాస్టల్స్ లో పనిచేసే సిబ్బంది తమ సొంత ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో అదే విధంగా హాస్టల్స్ ను కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వసతి గృహంలోని అసౌకర్యాలను తొలగించి, విద్యార్థులకు చక్కని వాతావరణాన్ని అందించాలన్నారు. మెస్ ఫీజులు,ఇతర హాస్టల్స్ నిర్వహణ వ్యవహారాల్లో వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెన్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య కె. రమేష్, ఉమెన్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య కె. రమనేశ్వరి, అసిస్టెంట్ వార్డెన్లు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఆర్ధికసాయం అందజేత

● చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ● జి.కొండూరు మండలంలోని 7 గురికి రూ.3,28,197లు మంజూరు.





**జి.కొండూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్ధిక సాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. జి.కొండూరు మండలంలోని 7 గురు లబ్ధిదారులకు రూ. 3,28,197లు మంజూరయ్యాయి. స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో లబ్ధిదారు లకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 23,418 మంది పేదలకు రూ. 281.38 కోట్లను ప్రభుత్వం అందించిందన్నా రు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నేతలు,ఎంపిడివో బి.వి. రామకృష్ణ నాయక్,తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ మండల అరుణ, మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, మైలవరం నియోజక వర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి),అంకెం ప్రియదర్శిని, పటాపంచల నరసింహారావు, పశ్చగోళ్ళ బాలకృష్ణ,సుఖవాసి శ్రీహరి, వివిధ గ్రామాల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల శాంతి పాదయాత్ర

● రెవ.ఫాదర్ అనీల్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో మైలవరం నుంచి చెవుటూరు కలువరిగిరి కొండ సిలువ వద్దకు శాంతి ర్యాలీ





**మైలవరం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక శాంతినగర్ లో గల ఆర్సీయం విచారణ దేవాలయము నుంచి ప్రపంచ శాంతి కోరుతూ బుధవారం క్రైస్తవులు జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలోని కలువరిగిరి కొండ సిలువ వద్దకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా విచారణ గురువు రెవ.ఫాదర్ అనీల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ మైలవరం విచారణ పరిధి లో 16 సంఘాలలో 40 రోజుల తపస్సుకాల ప్రార్ధనలు జరిపిస్తూ చివరి గ్రామముగా చెవుటూరు గ్రామంలో బుధవారం ముగింపుగా 16 సంఘము ల ప్రజలు, మైలవరం నుంచి కలువరి కొండ వరకు ప్రపంచం శాంతి ని కాంక్షిస్తూ, ప్రస్తుతం లోకంలో ప్రజలందరూ హింసలు, చెడు నడత, పాపపు మార్గంలో జీవిస్తూన్నారని ప్రభువైన యేసు క్రీస్తు వారు సిలువ మరణం ద్వారా పొరుగువారిని ప్రేమించాలని, ఐకమత్యం తో బతకాలని కోరుతూ శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అతిధి గురువు, రెవ ఫా. జయరాజు దివ్యపూజాబలి, దివ్య సప్రసాద ఆరాధన జరిపించారు, వచ్చిన భక్తులకు, చెవుటూరు యూత్, సంఘస్తులు ప్రేమవిందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి ఎన్. సింహారాయులు, ఉపదేశకులు, లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్, దీక్షాపరులు, మరియదళ సభ్యులు, సంఘపెద్దలు, మదర్ తేరిసాయూత్, 16 సంఘాల విశ్వాసులు సుమారుగా 600 మంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలి

- డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు





**గుంటూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల లోఈరోజు మోడరన్ పెంటాథలన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో తొమ్మిదవ యమ్ పి యఫ్ ఐ లేసర్ రన్ సీనియర్స్ మరియు మాస్టర్స్ 2025-2026 సంవత్సరం పోటీలు నిర్వహించినట్లు చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు తెలియచేశారు. ఈ పోటీలకు ముఖ్య అతిధిగా టి జె పి యస్ కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ కె. వి. బ్రహ్మం విచ్చేశారు. వీరు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడారంగాలలో రానించాలని,ఒలంపిక్ లో ఉన్నటువంటి ఈ క్రీడని ఇక్కడ నిర్వహించడం చాలా గొప్ప విషయమని, ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారులకు అభినందనలు అని చెప్పారు. అధ్యక్షులు వెలగపూడి ఉజ్వల్ గారు మాట్లాడుతూ మాస్టర్ కేటగిరిలో జి శ్రీనివాస్ నాయక్ (ఆంధ్రప్రదేశ్ ), ఏ దినేష్ (తెలంగాణ ), అమర్ జిత్ సింగ్ (తెలంగాణ ), సీనియర్ బాయ్స్ లో కె ప్రేంచంద్ (ఆంధ్రప్రదేశ్ ), ఆర్ నరేంద్ర (ఆంధ్రప్రదేశ్ ), యస్ షణ్ముఖ్ సంతోష్ (ఆంధ్రప్రదేశ్ ), సీనియర్స్ బాయ్స్ లో షేక్ జచేరియా (ఆంధ్రప్రదేశ్ ), యస్ కె పర్వీన్ (ఆంధ్రప్రదేశ్ ), సి రాలిని(ఆంధ్రప్రదేశ్ ) వారికి వరుసగా గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ కె మౌనిక, ట్రెజరర్ డింపుల్ కృష్ణ, ఆర్గనైజేజర్ సెక్రటరీ కె కృష్ణయ్య, సంకు సత్యనారాయణ, సాంబశివరావు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి, పి జి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, వ్యాయామ అధ్యాపకులు ఆర్ శివాజీ, లేసర్ రన్ ఇండియన్ టీమ్ చీఫ్ కోచ్ గమిడి సాంబశివరావు, గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్,వ్యాయామ అధ్యాపకులు సైదయ్య,మరియు ఇతర రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే





**పెనుగంచిప్రోలు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు, పడమర బజారు, రామాలయం వద్ద గల ఫంక్షన్ హాల్ నందు ప్రజాదర్బార్ కార్యక్రమం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటైన ప్రజాదర్బార్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని, దీని ద్వారా ప్రజల యొక్క సమస్యలు అర్జీ రూపంలో ఇవ్వడం వాటిని సంబంధిత విభాగాల అధికారులకు పంపడం జరుగుతుందన్నారు.,ప్రతి ఒక్కరి సమస్య కూడా త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది,ప్రజాదర్బార్లో మొత్తం సమస్యలు 112 రాగా, అందులో రెవిన్యూ విభాగం కు సంబంధించి 33, పెన్షన్లు కు సంబంధించి 24, స్థలాలు కు సంబంధించి 26, రేషన్ కార్డులకు సంబంధించి 8, ఇతర సమస్యలకు సంబంధించి 21 వినతి పత్రాలు రావడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క సమస్యను అనుకున్న సమయంలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఇంతే కాకుండా ప్రతి గ్రామం నుండి కూడా వారి యొక్క గ్రామము అభివృద్ధి చేయాలని, డ్రైన్లు, సిసి రోడ్లు, డొంక రోడ్లు, స్మశాన వాటికలు, కంప చెట్లు తొలగించడం,కరెంట్ సమస్యలు,యువత ప్లేగ్రౌండ్, పెనుగంచిప్రోలు గుడి దగ్గర రోడ్డు తుఫాన్ కాలనీలో సైడ్ డ్రైన్ లు,పోలీస్ స్టేషన్ దగ్గర టాయిలెట్లు ఇంకా ట్రాఫిక్ సమస్యలు వున్న వని బిజెపి నాయకులు అర్జీ ఇచ్చిన్నారు. రైతుల సమస్యలు పై అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బేనర్జీ, శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ మాజీ చైర్మన్లు కర్ల వెంకటనారాయణ, కాకాని, శ్రీనివాసరరావు, లు అర్జీలు ఎమ్మెల్యే కీ అందజేశారు. ఇంకా ఇతర సమస్యలు ఉన్నవని వాటిని త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలు నివారణ - అగ్నిమాపాక అధికారి ఎం.గౌతమ్





**మైలవరం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలు నివారణ సాధ్యమవుతుందని మైలవరం ఫైర్ అధికారి ఎం.గౌతమ్ అన్నారు. అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా 3 వ రోజు అగ్ని మాపక అధికారి మైలవరంలోని గూడవల్లి రాజ్య లక్ష్మి టవర్స్ (అపార్ట్మెంట్స్) లో అపార్ట్మెంట్ వాసులకు అగ్ని ప్రమాదాల నివారణ, అరికట్టడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పించారు. అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి స్లోగన్ తో ఈ నెల 14 నుంచి 20 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3 వ రోజు బుధవారం అగ్ని ప్రమాదాలు నివారణ, గ్యాస్ అగ్ని ప్రమాదాలు, కరంటు ద్వారా జరిగే అగ్ని ప్రమాదాలు వాటికి భయపడకుండా ఎలా నివారించాలి అనే అంశాలపై అగ్ని మాపక గౌతమ్ వివరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ లు పి.రాజా రత్న బాబు, ఐ.బాలాజీ, డ్రైవర్ ఆపరేటర్స్ ఎన్. పాపయ్య, వి. ఉదయ్ కుమార్, ఇతర ఫైర్ మాన్ లు ఎన్ వి వి ప్రసాద్, రవి బాబు, వెంకటేష్ నాయక్, తిరుపతి వెంకయ్య లు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**అమలాపురం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా పలు కార్యక్రమాలను వారి సంక్షేమానికి అమలు చేస్తోందని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్. రాజకుమారి తెలిపారు. కలెక్టరేట్ నందు దివ్యాంగులకు ఉపకరణాలను డిఆర్ఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల స్వతంత్రతను,చలన శీలతను జీవన నాణ్యతను మెరుగు పరచడానికి విద్యను అభ్యసించేందుకు ఈ ఉపకరణాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉపకరణాల పంపిణీ ద్వారా వారికి అవసరమైన సహాయక పరికరాలను అందించడం శుభ పరిణామం అన్నారు. ఈ పంపిణీ జిల్లా సర్వ శిక్ష అభియాన్ విద్యా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కదలలేని వారికి వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఊత కర్రలు నడవడానికి సహాయ పడతాయని,చేతి కర్రలు బ్యాలెన్స్ మద్దతు కోసం,వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి యంత్రాలు,దృష్టి లోపం ఉన్నవారికి. కంటి అద్దాలు,అంధుల చదవడం రాయడం కోసం బ్రెయిలీ లిపి స్లేట్ ,దివ్యాంగులకు చేతులు కాళ్లు అవయవాలు కోల్పోయిన కృత్రిమ అవయవాలు,చలన శీలతను పెంచడానికి మూడు చక్రాల వాహనాలు అంధులకు మార్గనిర్దేశం చేయడానికి అధునాతన స్టిక్స్ ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు ప్రత్యేక ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష, కలెక్టరేట్ ఏఓ కే కాశీ విశ్వేశ్వర రావు, కో-ఆర్డినేటర్లు ఎంబీబీ సత్యనారాయణ, భీమారావు, దివ్యాంగులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ సేవలు మెరుగుపరచాలి - సిపిఎం డిమాండు

**కాకినాడ, ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ సేవలు మెరుగుపరచాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండు చేసింది. ఈ మేరకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ రంగ సంస్థ పట్ల ప్రజలకు చాలా నమ్మకం ఉందన్నారు. ప్రైవేటు నెట్ వర్కులు ఎన్ని వచ్చినా బిఎస్ఎన్ఎల్ కు వినియోగదారుల కొదువ లేదన్నారు. అయితే ఇటీవల కాలంలో నెట్ వర్క సేవలు సక్రమంగా లేకపోవడం వల్ల వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రైవేటు నెట్ వర్క్స్ కంపెనీల వ్యాపారం కోసం బిఎస్ఎన్ఎల్ సేవలకు అంతరాయం కలిగిస్తున్నారా అనే అనుమానం కలుగుతుందన్నారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని కాకినాడ నగర పరిసర ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ మొబైల్ నెట్ వర్క సేవలు మెరుగుపరచాలని సిపిఎం డిమాండు చేస్తోందన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామన్నారు.

## చిరమనలో పోషహకార పక్షోత్సవాల కార్యక్రమం



**అనుమసముద్రంపేట,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఏ ఎస్ పేట మండలం లోని చిరమన గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకహార పక్షోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు గర్భవతులు చిన్నారులలో పౌష్టిక ఆహారం లోపాన్ని నివారించడంపై 1000 రోజుల సంరక్షణ పై వివరించారు. అలాగే చిన్నారుల్లో పోషక ఆహారం లోపం బరువు తక్కువ పిల్లలను గుర్తించి వారికి అదనపు ఆహారాన్ని తీసుకునే విధానాన్ని తల్లులకు పలు సలహాలతో సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు చిన్నారులు హెల్త్ సూపర్వైజర్ సలోమి అంగనవాడి కార్యకర్తలు పి హేమమాలిని పద్మావతి కామేశ్వరి సుబ్బ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గిరి సోలార్ జల వికాసం వేగవంతం చేయండి

**అడవులను, గిరిజనుల ఆదాయం పెంచడమే పథకం లక్ష్యం**





**హైదరాబాద్, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, ఈ పథకానికి సంబంధించిన విధి విధానాల ఖరారులో వేగం పెంచాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజాభవన్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అడవులను పెంచుతూనే, గిరిజనులకు ఆదాయం సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ పథకానికి 12,500 కోట్లు వెచ్చించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం అధికారులకు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వము గిరిజనుల వ్యవసాయ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో ఏకకాలంలో నిధులు కేటాయించలేదు అన్నారు. గిరిజనులకు ఆర్ వో ఎఫ్ ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా సోలార్ జల వికాసం ఉపయోగపడుతుంది అన్నారు. పట్టాలు పొందిన గిరిజనుల భూముల్లో జల వనరుల లభ్యత కోసం జియాలజికల్ సర్వే, తదుపరి బోర్లు వేయడం, సోలార్ పంపు సెట్లు బిగించడం అన్ని పనులు ఒకే ఏజెన్సీకి కేటాయించాలని తద్వారా జాప్యం జరగకుండా, గిరిజన రైతులు ఇబ్బందులు పడకుండా పథకం అమలు సులభతరం అవుతుంది అన్నారు. ఇ0దుకోసం అధికారులు సమావేశమై టెండర్ల ఖరారు కు విధి విధానాలు రూపొందించాలన్నారు. ఈ పథకం అమలులో ఉద్యాన వన శాఖ పాత్ర కీలకమైందని విషయం తెలిపారు. అవకాడో, వెదురు వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పంటల సాగు జరుగుతున్న తీరుపై గిరిజన రైతులకు అవగాహన కల్పించేందుకు స్టడీ టూర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పామాయిల్, వెదురు వంటి పంటలు చేతికి రావాలంటే కనీసం మూడు సంవత్సరాల సమయం పడుతుంది ఈలోపు గిరిజనులకు ఆదాయం సమకూరేందుకు అవసరమైన అంతర పంటల సాగును గుర్తించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మొదట ఈ పథకాన్ని ఆదిలాబాద్, భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు ఆయా జిల్లా అధికారులతో సంప్రదింపులు జరపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మే రెండో వారంలోగా పథకం అమలుకు అవసరమైన అన్ని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, అటవీశాఖ ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, గిరిజన శాఖ కమిషనర్ శరత్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ముషారఫ్ ఫరూకి, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఎస్,,ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ కు ఉత్తమ ప్రశంసా పత్రం




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన నెలవారీ క్రైమ్ సమీక్షా సమావేశంలో భాగంగా మార్చి నెలలో ఫోక్సో కేసులో నిందుతుడికి జీవిత ఖైదు తో పాటు వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేస్తు డి.సి.ఆర్.బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు చేస్తున్న ఎస్,ఐ గడ్డం ప్రవీణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ద్వారా ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డి.సి.ఆర్.బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డి.సి.ఆర్.బి సిబ్బంది ఎస్, ఐ ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులకు బహుమతులు

**కరీంనగర్, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీ చైతన్య కరీంనగర్ టెక్నో మల్కాపూర్ బ్రాంచ్ చెందిన విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉత్తమ బహుమతులు గెలుపు పొందారు. బుధవారం స్కూల్లో ఉత్తమ బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ పిల్లలు తమ ప్రతిభను నిరూపించుకోవాలి యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారని, వివిధ సాయి నిర్వహించబడే పలు పోటీ పరీక్షలు జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని, వాటిలో విజయాలు సాధించటానికి ఎంతగా ఉపకరిస్తుందని వారు తెలిపారు. పాఠశాలలో వార్షిక విద్యాప్రమాణికలు భాగంగా ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తూ అందులో అద్భుతంగా రాణించిన వారికి వివిధ పరీక్షలు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి శ్రీధర్ మల్లంపాటి శ్రీవిద్య ఏజీఎం ఏం. రాజు ప్రిన్సిపల్ కృష్ణవేణి,డీన్ సంతోష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ అవసరం!!

● రామగుండం పోలీస్ కమిషనరేట్లో మెగా హెల్త్ క్యాంప్ ● సిపిఆర్ పట్ల ప్రతి పోలీసుకు అవగాహన అవసరం ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా







**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ అవసరం అని పోలీస్ అధికారులకు, సిబ్బందికి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా పలు సూచనలను చేశారు. ఈ మేరకు బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంప్ ప్రారంభించిన సీపీ మాట్లాడుతూ..... పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, డాక్టర్ల సూచనలను పాటిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చిట్కాలు పాటించాలని తెలిపారు. సిపిఆర్ విధానం పట్ల ప్రతి పోలీసుకు అవగాహన అవసరం అని అన్నారు. ఉచితంగా సేవలు అందించిన ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## " గేమ్ ఆన్ ప్లే" జోన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇన్ఫినిటీ మాల్ లో చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల,వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ,నిర్మాత రాక్ లైన్ వెంకటేష్,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని,తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు.అనంతరం నిర్వాహకులు అభిలాష్,శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న,పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది.వర్చువల్ గేమ్స్,బౌలింగ్,సాఫ్ట్ ప్లే,క్రికెట్,హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్,డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు,రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు, గేమ్ ఆన్ నిర్వాహకులు,డైరెక్టర్ బాబీ,నటులు సాప్రమాట్,రోల్ రైడా,గాయత్రి భార్గవి,జనార్దన్ మహర్షి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘ అసెంబ్లీ కమిటీల నియామకం

**యాదవ్ పెద్దల సమక్షంలో నియామక పత్రాలు అందచేత**





**-హైదరాబాద్, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జంట నగరాలలో ఉన్న 24 అసెంబ్లీ నియోజకవర్గాలలో 19 అసెంబ్లీ లకు అధ్యక్షులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాదవ భవన్ చైర్మన్ చిట్టబోయిన నందకిశోర్ యాదవ్ మరియు ట్రస్ట్ సభ్యులు వుశ్కెల కిషన్ యాదవ్, పొటేల్ క్రిష్ణ యాదవ్, బొల్లబోయిన గోపాల్ యాదవ్, ఏశం మనీష్ యాదవ్, అందెల శైలేందర్ యాదవ్, గోకుల రామారావ్ యాదవ్ లు,అదే విధముగా సలహాదారులు వుశ్కెల పాండు యాదవ్, చిట్టబోయిన లడ్డు యాదవ్, కన్నె రమేష్ యాదవ్, గొడుగు శ్రీ నివాస్ యాదవ్ ల సమక్షంలో నియోజకవర్గాల వారీగా నియమించబడిన అధ్యక్షులకు నియామక పత్రములు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యాదవుల ఐక్యత మరియు రాజ్యాధికారం లో వారి వాటా మరియు యాదవుల అభివృద్ధి కొరకు చర్చించడం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం కమిటి సభ్యులు, సలంద్రి చౌదరి నిరంజన్ యాదవ్, సల్లా ఆనంద్ యాదవ్, పొటేల్ నవీన్ యాదవ్, కె.సంజయ్ కుమార్ యాదవ్, బొద్దం కిట్టు యాదవ్, బోడి అన్ను యాదవ్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, ముచ్చెర్ల సత్యనారాయణ యాదవ్, మారబోయిన మధుసూధన్ యాదవ్, గొర్ల సాయిరాం యాదవ్, బత్తుల రమేష్ యాదవ్, పసుపుల శైలేందర్ యాదవ్, గెల్లవేయిన అశోక్ యాదవ్, సల్లా శ్రీశైలం యాదవ్ తదితరులు హాజరై నారు.

# సినీనటి జయసుధ చైర్మన్ గా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం

● వ్యక్తిగత క్యాటగిరిలో 1172 నామినేషన్స్ ● చలన చిత్రాలు, డాక్యుమెంటరి, పుస్తకాలు తదితర క్యాటగిరి లలో 76 నామినేషన్స్ ● ఈ నెల 21 నుండి స్క్రీనింగ్ చేయనున్న జ్యూరీ సభ్యులు



**హైదరాబాద్ ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ కు అందిన నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని జ్యూరీ సభ్యులకు ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు కోరారు. మంగళవారం ఎఫ్ డి సి సమావేశ మందిరంలో జ్యూరీ చైర్మన్ సినీనటి జయసుధ అధ్యక్షతన గద్దర్ అవార్డ్స్ జ్యూరీ సమావేశం జరిగింది. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను ఛాలెంజ్ గా తీసుకుని ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేయ నున్న ట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగానికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చే విధంగా వ్యవహరించాలని జ్యూరీ సభ్యులను కోరారు. జ్యూరిలో నిష్ణాతులైన వారిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. 14 ఏండ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డ్స్ ను ఇస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డ్స్ కు ఇంత స్పందన రాలేదని చెప్పారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్. హరీష్ మాట్లాడుతూ సినీ నటి జయసుధ చైర్మన్ గా 15 మందితో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గద్దర్ అవార్డ్స్ కు అన్ని కేటగిరీ లకు కలిపి 1,248 నామినేషన్లు అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతుందని చెప్పారు.ఈ గద్దర్ అవార్డు లకు గాను వివిధ క్యాటగిరిల ఎంట్రీ లకు గాను వచ్చిన నామినేషన్ల స్క్రీనింగ్ ప్రక్రియ గురించి సభ్యులు చర్చించారు. ఈ పురస్కారాలకు వ్యక్తిగత క్యాటగిరి లో 1172, ఫీచర్ ఫిలిం, బాలల చిత్రాలు, డెబిట్ చిత్రాలు, డాక్యుమెంటరీ/ లఘుచిత్రాలు, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర క్యాటగిరిలలో 76 దరఖాస్తులు వచ్చినట్టు జ్యూరి తెలిపింది.

# హైదరాబాద్

## సుప్రీంకోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిది

**మాజీ మంత్రి హరీశ్ రావు**




**హైదరాబాద్, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి):** కంచ గచ్చిబౌలి భూముల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వ పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైనదో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాధ్యత గల ప్రభుత్వం కావాలనే సెలవు దినాల్లో బుల్డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. కంచగచ్చిభూముల విషయంలో ఇవాళ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు ఓ ప్రకటనలో స్పందించారు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం అని కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించిందన్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపన అయినట్లే ఈరోజు కూడా జరిగిందన్నారు.విధ్వంసమే విధానంగా : విధ్వంసమే విధానంగా సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన సాగుతున్నదని ధ్వజమెత్తారు. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం సృష్టిస్తే నేడు బుల్డోజర్లతో పర్యావరణ హననం చేశారని ఆరోపించారు. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉందని అందుకే బాధ్యతగా బీఆర్ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక ఇచ్చామని అందులో ఆధారాలతో సహా వాస్తవాలు వివరించామన్నారు. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్ కు బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలన్నారు.

## పాఠశాలలో విష ప్రయోగ ఘటన నిందితుడు అరెస్టు.ఎస్పీ అఖిల్ మహాజన్.

**అదిలాబాద్ ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** ఇచ్చోడ మండలం ధర్మపురి గ్రామం నందు ప్రాథమిక పాఠశాల లో ఆది సోమవారాలు సెలవు ఉండడంతో పాఠశాల పూర్తిగా మూసి వేయబడి ఉంది. మంగళవారం ఉదయం పాఠశాల భవనంలోని వంటగది తాళం పగలగొట్టబడి ఉండడంతో అందులో ఒక పాత్ర నందు బకెట్ నందు తెలుపు వర్ణంతో నీరు ఉండడం అదేవిధంగా వంటగది సామాగ్రికి విజిల్స్ కి ఆ అనుమానిత కలుషిత నీరు ఉండటంతో అనుమానం వచ్చిన టీచర్ ప్రతిభ సర్పంచిని,స్థానిక పెద్దలను విచారించగా అది పురుగుల మందు అని తేలడంతో టీచర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీసులు విచారణ చేపట్టి అనుమానితుని అరెస్టు చేయడం జరిగింది.అనుమానితుడైన సోయం కిస్టు ధర్మపురి గ్రామం గోండు గూడ నివాసి ని విచారించగా తానే తన సోదరుడి ఇల్లు నిర్మల్ నుండి పురుగుల మందు తీసుకొని వచ్చి పాఠశాల వంటగది తాళాన్ని పగలగొట్టి ఇట్టి చర్యను చేపట్టినట్టు ఒప్పుకున్నాడని తెలియజేశారు.ఈ ఘటన నందు పాఠశాల విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగలేదని,ఘటనపై ఈరోజు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్,ఇచ్చోడ సిఐ భీమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.

## గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి బాగుంది

**కోరుట్ల, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు మంగళవారం స్వల్ప అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్నవిద్యార్థుల ఆరోగ్యం పరిస్థితి బాగా ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు.బుధవారం ఆయన పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ని సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణీ తో కలిసి సందర్శించారు.ఈ సంధర్భంగా అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వైద్య సదుపాయాలు ఇలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు చెప్పాలని ఆన్నారు. విద్యార్థుల కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉప వైద్యాధికారి డా. శ్రీనివాస్ తెలిపారు. వారి వెంట ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ వినోద్ కుమార్, ఎపిడెమాలజిస్ట్ డా. వంశి, హెల్త్ సూపర్వైజర్లు ధనుంజయ, నాగభూషణం, శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి రమణ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రిసెప్షన్ వర్టికల్ మీటింగ్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

**కామారెడ్డి ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**కామారెడ్డి ఎస్.పి రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి పిటిషన్ దారుడు ఇచ్చే పిటిషన్ను తక్షణమే నమోదు చేసి, వెంటనే రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ వర్టికల్ అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ సమర్థవంతంగా, పారదర్శకంగా కొనసాగాలని మరియు ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

# ఎడిటోరియల్

## విజయసాయిరెడ్డికే సీటు ...కాకపోతే ?

వైసీపీలో ఒకనాటి జగన్ నీడ అయిన విజయసాయిరెడ్డి ఇపుడు రాజకీయంగా సన్యాసం తీసుకున్నారు. అయితే ఆ రాజకీయ సన్యాసం నుంచి ఆయన తొందరలోనే బయటకు వస్తారని చర్చ సాగుతోంది. ఆయన కోసమే ఏపీలో రాజ్యసభ సీటుకు ఉప ఎన్నిక జరుగుతోందా అన్నది కూడా ఉంది. జనవరి 25న విజయసాయిరెడ్డి తనకు వైసీపీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ తరువాత అదే నెల 30న వైసీపీకి రిజైన్ చేశారు. ఇక తన రాజకీయ జీవితం పరిసమాప్తం అన్నారు. వ్యవసాయమే తనకు ఇక సాయం అని కూడా చెప్పారు.అంతా బాగానే ఉంది అనుకునేంతలో ఆయన గత నెలలో మీడియా ముందుకు వచ్చి ప్రస్తుతానికి రాజకీయ సన్యాసం లో ఉన్నాను అని ట్విస్ట్ ఇచ్చారు. ఇపుడు చూస్తే ఏపీలో ఆయన వల్ల ఖాళీ అయిన రాజ్యసభ సీటుకు ఉప ఎన్నికల జరగనుంది. అయితే ఆ సీటు ఎవరికి దక్కుతుంది అన్నది చర్చగా మరోమారు ముందుకు వచ్చింది.తెలుగుదేశం పార్టీ ఆ సీటుని తీసుకోవడానికి ఆసక్తిగానే ఉన్నప్పటికీ రాజధాని పోలవరం సహా ఏపీ విషయంలో అనేక అంశాలలో కేంద్ర ప్రభుత్వం సాయం అవసరం అని భావిస్తోంది. దాంతో బీజేపీ పెద్దలు కోరుకుంటే వదులుకోవడానికి సిద్ధమని అంటున్నారు ఇక జనసేనకు ఈ సీటు మీద ఆశలు ఉన్నా కూడా బీజేపీ పెద్దలే కోరుకుంటే ఆ పార్టీ కూడా సరేనని అంటుందని చెబుతున్నారు.అంటే ఈ సీటు కచ్చితంగా బీజేపీకే వెళ్తుంది అని చెబుతున్నారు. మరి బీజేపీలో ఎవరికి ఇస్తారు అన్నదే చర్చగా ఉంది. విజయసాయిరెడ్డికే ఈ సీటు అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ఎందుకంటే ఆయన వైసీపీ నుంచి బీజేపీలోకి వెళ్ళడానికే ఈ విధంగా జనవరి లో తన ఎంపీ సీటుకు రాజీనామా చేశారు అని అంటున్నారు. ఏపీలో బీసీ నేత ఆర్ క్రిష్ణయ్య చేసినట్లుగా వైసీపీ నుంచి బీజేపీలోకి వెళ్ళి మరీ తన సీటుని నిలబెట్టుకోవచ్చు అన్న ఆలోచనతో అన్నీ మాట్లాడుకునే ఈ విధంగా చేశారు అని అంటున్నారు.అయితే విజయసాయిరెడ్డికి ఎంపీ సీటు అంటే ఏపీలో కూటమి పెద్దన్న టీడీపీ ఒప్పుకోవాలి. మరి ఆ పార్టీ ఎంతమేరకు అంగీకరిస్తుంది అన్నది చర్చగా ఉంది. ఇక సిట్ మరోసారి విజయసాయిరెడ్డిని విచారణకు పిలిచింది. అయితే ఆయనకు సాక్షిగానే లిక్కర్ స్కాం విషయంలో పిలిచింది అని అంటున్నారు. ఆయన ఈ నెల 18న హాజరు అవుతున్నారు. మరి ఆయన సాక్షిగా ఈ కేసులో విచారణకు హాజరై ఏమి చెప్పబోతున్నారు అన్న దానిని బట్టి కూడా ఆయన ఫ్యూచర్ పాలిటిక్స్ ఏంటో తెలుస్తుంది అని అంటున్నారు.ఏపీలో టీడీపీ అధినేత తనకు వ్యక్తిగతంగా శత్రువు కాదని పార్టీ పరంగానే రాజకీయంగానే తాను అప్పట్లో విమర్శలు చేశాను అని రాజీనామా చేసిన సందర్భంలోనే విజయసాయిరెడ్డి క్లారిఫికేషన్ ఇచ్చేశారు. అయితే అది ఆయన ఆచరణలో కూడా రుజువు చేసుకోవాల్సి ఉంటుందా అన్న చర్చ ఉంది. అలా పరిణామాలు అన్నీ ఒక కొలిక్కి వస్తే కనుక విజయసాయిరెడ్డి ఏపీ నుంచి బీజేపీ కోటాలో టీడీపీ మద్దతుతో పెద్దల సభలో అడుగుపెడతారు అని అంటున్నారు.ఒకవేళ ఈ ఈక్వేషన్స్ లో ఏమైనా తేడాలు వస్తే కనుక విజయసాయిరెడ్డిని పక్కన పెట్టి వేరే వారికి చాన్స్ ఇస్తారని అంటున్నారు. అది కూడా బీజేపీలోని వారికే అని చెబుతున్నారు. ఆ చాన్స్ విశాఖ జిల్లాకు చెందిన మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకే అని చెబుతున్నారు. ఆయన కూడా బీజేపీకి బెస్ట్ ఆప్షన్ గా ఉన్నారని చెబుతున్నారు. బీజేపీ పెద్దలకు ఆయన అత్యంత సన్నిహితుడని ఆయనకు సీటు ఇవ్వడం ద్వారా ఏపీలో పార్టీ వాయిస్ ని బలంగా వినిపించాలన్న ఆలోచనలు ఉన్నాయని చెబుతున్నారు.ఇదిలా ఉంటే బీజేపీ మనసులో ఏముందో ఎవరు ఉన్నారో తెలుసుకునేందుకు చంద్రబాబు ప్రయత్నించవచ్చు అని అంటున్నారు. ఆయన విదేశీ టూర్ కోసం వారం పాటు వెళు న్నారు. ఆయన తిరిగి ఈ నెల 22న ఢిల్లీకి చేరుకుంటారు. ఈ సందర్భంగా కేంద్ర పెద్దలతో బాబు భేటీ అయి ఏపీలో రాజ్యసభ అభ్యర్ధి ఎవరు అన్నదాని మీద చర్చిస్తారు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే ఏపీ రాజ్యసభ సీటు మూడొంతులు విజయసాయిరెడ్డికే అని అంటున్నారు. ఆయన కాకపోతే మాత్రమే జీవీఎల్ పేరు తెర మీదకు రావచ్చు అని చెబుతున్నారు.

## వైభవంగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సింహాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో కొత్తపేటలో బుధవారం వైభవంగా ప్రారంభమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి సింహాద్రి అప్పన్న చందన మహెూత్సవంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించి అప్పన్న స్వామి ఆశీస్సులు అందుకున్నారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పోలవరపు దుర్గారావు దంపతులు బుధవారం ఉదయం తొలి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .గత 22 ఏళ్ళుగా శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామి సింహాద్రి అప్పన్న చందనోత్సవాలను సింహాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్గనైజర్ బీజేపీ సీనియర్ నాయకులు పోలవరపు దుర్గారావు తెలిపారు.బుధవారం ప్రారంభమైన ఈ చందనోత్సవం 15 రోజులపాటు ఘనంగా నిర్వహిస్తామని ఈనెల 30వ తేదీన నిజరూప దర్శనం మరియు స్వామి వారి ఊరేగింపుతో కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పోలవరపు బ్రదర్స్ రాజు, సత్తి పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం

### సెంట్రల్ ఎలక్ట్రాల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సెంట్రల్ ఎలక్ట్రాల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో రాజకీయ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో 1200 ఓటర్లకు పైపడి ఉన్న పోలింగ్ కేంద్రాలలో గల ఓటర్లను కొత్త పోలింగ్ కేంద్రాలకు కు షిఫ్ట్ చేసే విధంగా చర్చించారు. అందుకు అనుగుణంగా 50 కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్ల ఎన్రోల్మెంట్ ల గురించి చర్చించారు. కొత్త ఓటర్లను ప్రోత్సహించాలని వారి పేర్లను ఎన్రోల్ అయ్యేటట్టు చూసుకోవాలని అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్త ఓటర్ల నమోదు కొరకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రానిక్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమాలను నిర్వహించాలని తద్వారా ప్రజలకు చైతన్య పరచాలని అన్నారు. ఈ సమావేశంలో ఏ ఈ ఆర్ వో లైన విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్ పి సత్యకుమారి, సెంట్రల్ తాసిల్దార్ వెంకటరామయ్య, నార్త్ తహసిల్దార్ సూర్యారావు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్ వీరభద్రరావు (సిపిఐ), ఎం వినోద్ కుమార్ (బీఎస్పీ), ఎన్ వెంకట్ (బిజెపి), ఎన్ సాంబశివరావు (టిడిపి ) జి సుందర్పాల్ (వైఎస్ఆర్సిపి), బి వంశీకృష్ణ (జనసేన పార్టీ) పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండకూడదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఎంజి రోడ్, ఈట్ స్ట్రీట్, పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చెత్త సేకరణ నిరంతరాయంగా జరుగుతుండాలని, ప్రతిరోజూ ఇంటివద్దనే చెత్త సేకరించి ప్రజలకు పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, 100% చెత్త సేకరణ ఇంటి వద్దనే జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని అందుకు అనుగుణంగా అవసరమైన వాహనాలను ఇంజనీరింగ్ సిబ్బందితో సమన్వయం పరుచుకొని ఎప్పటికప్పుడు వ్యర్థాలను తీసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం ఇంజనీరింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతిరోజు వ్యర్థాల సేకరణ 100% జరగాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలి, వంటి విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# 300 మందికి ఉచిత వైద్యం

### 25 మందికి ఉచితంగా కంటి అపరేషన్లు





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ అజిత్ సింగ్ నగర్ లెనిన్ సెంటర్లోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ కేశవరపు సాంబశివరావు ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలిట్ బ్యూరో సభ్యులు స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉచిత వైద్యం అందించేందుకు ఎప్పుడు ముందుంటుందని అన్నారు. దాదాపు 180 పైగా వ్యాధులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యం కూడా ఉచిత వైద్యం అందించేందుకు రావడం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి మెగా వైద్య శిబిరాలు, సెంట్రల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. సంధ్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో దాదాపు 25 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించాలని వారందరికీ ఉచితంగా అందిస్తామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ సురేష్, చర్మవ్యాధుల నిపుణులు గుత్తా శివాజీ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు షేక్ పర్వీన్, యలవర్తి శ్రీకాంత్, బంగారు నాయుడు, షేక్ గౌసియా, వేల్పుల రాజేష్, చింతా శ్రీను, జిమ్ శీను, గద్దం శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# శీతల పానీయాలు, కోకో కోలా, కూల్ డ్రింక్ లను నిలువరించాలి.

### ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్ .




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శీతల పానీయాలు, కోకో కోలా, కూల్ డ్రింక్ లను నిలువరించి, పండ్ల రసాలు, కొబ్బరిబోండాలు, వ్యవసాయ ఉత్పత్తులును ప్రచారం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్ చేశారు. “శీతల పానీయాలు, కోకో కోలాలు, కూల్ డ్రింకులు వద్దు – కొబ్బరి బొండాలు, పళ్ళ రసాలు, మజ్జిగ ముద్దు.”అంటూ ఎఐవైఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో లెనిన్ సెంటరు లో కూల్ డ్రింక్స్ క్రింద పోసి, కొబ్బరి బొండాలు, బత్తాయి, పుచ్చకాయ, లాంటి పండ్లను భుజాలమీద పెట్టుకుని వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ వేసవికాలం సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శీతల పానీయాలు, కూల్ డ్రింకులు, కోకో కోలాలు తాగడం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయనిగర్భిణీ స్త్రీలు ఖాళీ కడుపుతో 7అప్ తాగితే పిండం కరిగిపోతుంది. కొత్తగా పెళ్లయిన వారు బిర్యానీ తిని త్వరగా జీర్ణం కావడం కోసం కూల్ డ్రింక్ తాగితే ఎంత మందికి సంతానం లేకుండా పోతున్నారో ఎవరికైనా తెలుసా అని ప్రచారం చేయవలసిన భాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.కోక్, థంప్స్ అప్, 7అప్, పెప్సీలు వల్ల కిడ్నీలు ఫెయిల్ అవుతున్న సంఖ్య రోజు రోజుకీ పెరుగుతుందని, ఇటీవల కాలంలోనే (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) విడుదల చేసినటువంటి శీతల పానీయాల్లో, పురుగుల మందు థంప్స్ అప్ 7.2%, కోక్ 9.4%, 7అప్ 12.5%, మిరిండా 20.5%, పెప్సీ 10.9%, ఫాంటా 29.1%, స్ప్రైట్ 5.3%, ఫ్రూటీ 24.5%, మాజా 19.3%. శాతం ఉందనేది బహిరంగ రహస్య అని నిలువరించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదాయం తప్ప ప్రజల ఆరోగ్యాలు పట్టవా అంటూ నినిదించారు.మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి అంటూ ప్రజల్ని మేల్కొలిపే కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని లెనిన్ సెంటర్లో వినూత్న రీతిలో నిరసన కార్యక్రమముచేపట్టినట్లు తెలియజేశారు. ప్రభుత్వం,సినీ ప్రముఖులు వారి ఆదాయం కోసం కోక్, థాంసప్, లాంటి శీతల పానీయాలు ప్రచారం కాకుండా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే కొబ్బరి బొండాలు, పండ్ల రసాలు, వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ప్రచారం చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, కార్యదర్శి లంకా గోవిందరాజులు, సిపిఐ నాయకులు తాడి పైడయ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం సాయికుమార్, షాదిక్, ఏఐవైఎఫ్ నాయకులు సింగంశెట్టి మోహన్ ప్రసాద్, ఐ.ఆంజనేయులు, శ్రీరం రవికుమార్, కంది ఆదినారాయణ, జి రవి, గంట మమత, నరేష్, షైనీ, స్వప్న, సరోజిని , నాగ పార్వతి, దమ్ము రమేష్, పాల్గొన్నారు..

## 6వ ఆర్థిక సంఘం చైర్మన్ డా.అరవింద్ పనగారియా బృందానికిస్వాగతం పలికిన మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ, ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్లో రెండు రోజుల పర్యటన నిమిత్తం నగరానికి విచ్చేసిన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డాక్టర్ అరవింద్ పనగారియా కి గన్నవరం విమానాశ్రమంలో రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సాదర స్వాగతం పలికారు. మన రాష్ట్రానికి విచ్చేసిన ఆర్థిక సంఘం బృందంలో చైర్మన్తో పాటు 16వ ఆర్థిక సంఘం సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండా ఉన్నారు.రాష్ట్రంలో రెండు రోజులపర్యటనలో భాగంగా తిరుపతి, విశాఖపట్నం నగరాల్లో జరిగే ప్రత్యేక సమావేశ కార్యక్రమాల్లో 16వ ఆర్థికసంఘంతో కలిసి రాష్ట్రప్రభుత్వం పలు ఆర్థిక అంశాలపై చర్చించనుంది. రాష్ట్ర పురోగతికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన సాయం వంటి కీలకమైన ఆర్థిక, ప్రణాళిక అంశాలపై రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ 16వ ఆర్థిక సంఘం ముఖ్య అధికారులకు వివరించనున్నారు.

## డిగ్రీలు స్థాయిలో ఒక మేజరా! రెండు మేజర్లా!!

- రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల ప్రవేశాల విషయంలో ప్రభుత్వము నిర్ణయాలను వేగముగా తీసుకోవాలి
- ఏ బి వి పి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డిగ్రీ స్థాయిలో ఒక మేజరా రెండుమేజర్ల ను ఉంచాలన్న విషయముపై ప్రభుత్వం వెంటనే తగిన నిర్ణయం తీసుకోవాలని ఏ బి వి పి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసి, ఆ కమిటీ సమావేశము నిర్వహించి పదిరోజులు కావస్తున్న , ఇంకా ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించక పోవటాన్ని ఏబీవీపీ నిరశిస్తుందని గోపి అన్నారు.మేజర్ల విధి విధానాలపై కమిటీ యొక్క నివేదికని వెంటనే బహిరంగ పరచాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందనిఅధికారుల సమన్వయ లోపం వల్ల ఇన్ని రోజులుగా కమిటీ నివేదిక రాలేదని విద్యార్థి లోకం భావిస్తున్నదనిఏబీవీపీ ఆయన ఆరోపించారు. విద్యాశాఖ మాత్యులు లోకేష్ వెంటనే ఈ విషయాన్ని పరిశీలించి తగు నిర్ణయాన్నివెంటనే తీసుకొని విద్యారంగంలో ఏర్పడిన గందరగోళాన్ని నివారించవలసిందిగా ఏబీవీపీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇంజనీరింగ్ అడ్మిషన్లతో ముడి పెట్టకుండా, డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, జూలై మొదటి వారం కల్లా మొదటి డిగ్రీ విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోందని ఏ బి వి పి రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి అన్నారు.

## రైతుల పాలిట శాపంగా మారిన అకాల వర్షాలు







**కలువాయి, ఏప్రిల్ 16 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలంలో అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. గత మూడు రోజులుగా వాతావరణం లో వచ్చిన మార్పులు కారణంగా తీవ్రమైన గాలులు వర్షాలతో వరి, నిమ్మ, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అసలే సరైన దిగుబడులు లేక కొట్టుమిట్టాడుతున్న రైతులపై ఈ అకాల వర్షాలు నష్టాల్లోకి నెట్టేసాయి. ఈ అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన మండల ఉద్యానవన శాఖ అధికారి మిథుల మరియు వ్యవసాయ శాఖ అధికారి ప్రతాప్ తెలిపిన వివరాల మేరకు మండలం మొత్తం మీద 40 ఎకరాల్లో నిమ్మ చెట్లు, 6 ఎకరాల్లో అరటి చెట్లు, 15 ఎకరాల్లో వరి పంట కు నష్టం జరిగినట్లు ఒక ప్రాథమిక అంచనా వేశారు. మరికొంత పరిశీలించి నష్టానికి సంబంధించి పూర్తి వివరాలను పై అధికారులకు పంపిస్తామని తెలియజేశారు. ఈ వర్షాలకు తెలుగురాయపురం – కోటి తీర్థం రహదారిపై పెనుగాలులకు తాటి చెట్లు కూలడంతో వాహనదారులు కొంత ఇబ్బందిని ఎదుర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు ఆ చెట్లను తొలగించి వాహన రాకపోకలను పునరుద్ధించారు.

## ఒక్కసారిగా మారిన వాతావరణంతో సేదతీరిన జనం



**సంగం, ఏప్రిల్ 16 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండలంలో వాతావరణం ఒక్కసారి గా మారింది. ఆకాశం నల్లటి దట్టమైన మేఘాలతో కమ్ముకుని ఈదురు గాలుల తో కూడిన వర్షం కురిసింది. తీవ్ర ఎండల తో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వాతావరణం మారి చల్లబడడంతో కొంత ఉపశమనం పొందారు.

# "మాదకద్రవ్యాలు వద్దు - నైపుణ్యాలు ముద్దు"అనే అంశంపై అవగాహన సదస్సు










**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగ ముప్పును ఎదుర్కోవడానికి మరియు నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి ఒక బలమైన చొరవగా, "మాదకద్రవ్యాలు వద్దు - నైపుణ్యాలు ముద్దు" అనే ప్రభావవంతమైన స్లోగన్తో పొట్టి శ్రీరాములుకళాశాలలో మాదకద్రవ్యాల వినియోగంపై ప్రదమ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సెమినార్ ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈగిల్ ప్రతినిధి కె. నాగేష్ బాబు (సుపరిండేంట్ అఫ్ పోలీస్ ఈగల్), మాట్లాడుతూ మాదక ద్రవ్యాలముప్పును ఎదుర్కోవడంలో అప్రమత్తత మరియు సమాజ భాగస్వామ్యం యొక్క అవసరాన్ని నొక్కి చెపుతూ యువత ఈ విధమైన చెడుఅలవాట్లకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడవాలని కోరారు. ఏ సీ పికిరణ్ కుమార్ ఈ కార్యక్రమంలో విధ్యార్థులను ఉద్దేశించి మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క చట్టపరమైన పరిణామాలుమరియు సామాజిక ప్రభావాన్ని, విద్యార్థులు తమ అవగాహనతో తెలుసుకొని వాటి పట్ల తోటి వారికి అవగాహన కల్పించాలని తెలియజేసారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వ్యతిరేక విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల అక్రమరవాణాను నియంత్రించడానికి అమలు చేస్తున్న వ్యూహాలు మరియు నివారణలో విద్యార్థుల పాత్రపై కొన్ని సూచనలు చేయడం జరిగింది.అలాగే ఆయన విద్యార్థులకు మత్తు పదార్థాలవల్ల కలిగే హాని మరియు వాటికి బానిసలైతే జరిగే పరిణామాలను చక్కగా వివరించి వారికి కొన్నిసలహాలు సూచనలు కూడా చేయడం జరిగింది.డాక్టర్ జగదీస్ మనో, వైద్యనిపుణులు (ఆరోగ్య నిపుణుడు), మాదకద్రవ్య వ్యసనం వల్ల కలిగే శారీరక మరియు మానసిక ప్రమాదాలనువిద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన విధ్యార్థులతో తనకు ఎదురైన నిజ జీవిత అనుభవాలు మరియుఅయన శోదించిన కొన్ని కేసుల అధ్యయనాలను విధ్యార్థులతో పంచుకుని ఆ సమస్య యొక్క తీవ్రతను వివరించి చెప్పారు.డాక్టర్ శ్రీమతి స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ మహిళా సాధికారత మరియు యువత అభివృద్ధి కోసం యువతీ యువకులుచేయవలసిన కొన్ని మంచి పనులు గురించి వారి దైనందిన అలవాట్లకు బదులుగా నైపుణ్యం ఆధారిత కెరీర్లు మరియు సానుకూలజీవనశైలిని ఎంచుకోవడానికి ఎలా ముందుకు వెళ్ళాలి అనే అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. శరవణ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్య వ్యసనం మీ ఆరోగ్యానికి, మీ భవిష్యత్తుకుమరియు మీ సమాజానికి తీవ్రమైన ముప్పు. ఇది మీ శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా సంతృప్తికరమైనజీవితానికి గల సామర్థ్యాన్ని కూడా క్షీణింపజేస్తుంది, దేనినైన సాధించే శక్తి మీలోనే ఉందని గుర్తుంచుకోవాలని నేను మీ అందరినీకోరుతున్నాను.కళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుదీర్ విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీలో ప్రతి ఒక్కరూ మీ మానసిక,భావోద్వేగ మరియు శారీరక శ్రేయస్సును కాపాడుకోవడం ఎంత ముఖ్యమో నేను చెప్పవలసిన అవసరం లేదు అని అనుకొంటున్నాను.జీవితంలో విజయం సాధించడంలో మీకు సహాయపడని మాదకద్రవ్యాలకు నో చెప్పడం మరియు నైపుణ్యాలకు అవును అని చెప్పడం యొక్కప్రాముఖ్యతను హైలైట్ చేయడం ఈరోజు మా దృష్టి.ఈ ప్రచారంలో విద్యార్థులను ఆరోగ్యకరమైన జీవిత ఎంపికల వైపు నడిపించే లక్ష్యంతో ఇంటరాక్టివ్ సెషన్లు, వ్యక్తిగత కథలుమరియు నైపుణ్య అభివృద్ధి వర్క్షాప్లు ఉన్నాయి. యువత మాదకద్రవ్యాలను తిరస్కరించాలని మరియు బదులుగా, వ్యక్తిగత,జాతీయ వృద్ధికి దోహదపడే విలువైన నైపుణ్యాలను పొందడంపై దృష్టి పెట్టాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుదీర్ , ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. శరవణ కుమార్ , ఇన్చార్జ్ ట్రెజరర్జి. సందీప్ , గ్రంధి పవన్ కుమార్ జాయింట్ సెక్రటరీ, కె.బి.యన్. కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. నారాయణ రావు విభాగాధిపతులు,అధ్యాపక సిబ్బంది, యన్.యస్. యస్ యూనిట్, య్యాంటి ర్యాగింగ్ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**సంగం, ఏప్రిల్ 16 (వార్తాప్రభ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంఘం మండల కేంద్రంలోని సంగమేశ్వరాలయం లో శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఏకాంత సేవ తో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారిని, అమ్మవార్ల ను సుగంధ పరిమళ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ఏకాంత సేవ నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల ఏకాంత సేవ ను తిలకించి తరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం నాయకులు ఏకాంత సేవ కు ఉభయ కర్థలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ గునుపూడి గిరి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలు జరిగిన ఈ 15 రోజుల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రాజేష్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్.ఓ.సి పత్రం అందజేత

### కూటమి నేతలతో కలిసి అందించిన కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆంధ్రా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితుడు పిచ్చుక లింగారావుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ఎల్.ఓ.సిపత్రాన్ని అందజేశారు.హెచ్ బీ కాలనీ కు చెందిన పిచ్చుక లింగారావు(78) ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు.మెరుగైన చికిత్స కోసం ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా రూ 2, లక్షల 39 వేల ఎల్ ఓ సి పత్రాన్ని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు పచ్చవ మల్లిఖార్జున, దొడ్ల రాజా, దేవిన హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధిలో లీడ్ బ్యాంకు కీలకపాత్ర

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**లీడ్ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ నూతన రీజనల్ మేనేజర్, ఎన్టీఆర్ జిల్లా డీసీసీ–డీఎల్ఆర్సీ కన్వీనర్ ఎంవీ తిలక్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ లక్ష్మీశ.. నూతన కన్వీనర్కు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా సమగ్రాభివృద్ధిలో లీడ్ బ్యాంక్ది కీలక పాత్ర అని.. డీసీసీ–డీఎల్ఆర్సీ కన్వీనర్గా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో చేరువచేయడంలో, వివిధ రకాల బ్యాంకు రుణాల మద్దతులోనూ సానుకూల దృక్పథంతో ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కోరారు.కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.ప్రియాంక పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గ ఓబీసీ డిపార్ట్మెంట్ సెల్ ఛైర్మెన్ గా మసనం సుధాకర్



**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శికి మసనం సుధాకర్ ను మైలవరం నియోజకవర్గ ఓబీసీ డిపార్ట్మెంట్ సెల్ చైర్మెన్ గా నియామించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మరియు ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ సెల్ ఛైర్మెన్ నల్లమోతు శ్రీనివాసరావు ల చేతి మీద నియామక ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసనం పార్టీ కి చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనకు బాధ్యతలు కట్టబెట్టిందని,2019 మరియు 2024 పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలలో సుధాకర్ మైలవరం నియోజకవర్గం పార్టీ కొరకు విస్తృత ప్రచారం నిర్వహించారని తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిలో నియమించినందుకుఅధ్యక్షులు పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైస్ షర్మిలా రెడ్డి ,రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు శొంఠి నాగరాజు కు అలాగే ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్,ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ డిపార్ట్మెంట్ సెల్ ఛైర్మెన్ నల్లమోతు శ్రీనివాసరావు లకు మరియు స్థానిక నాయకులకు ధన్యవాదములు తెలియచేస్తూ పార్టీ బలోపేతానికి కృషీ చేస్తానని తెలిపారు.

## పెద్ద ఎత్తున పిఆర్టియు చేరికలు




**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**పిఆర్టియు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు చేరారు.విజయవాడలోని కేఎల్ రావు భవన్ లో బుధవారం నాడు జరిగిన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు సమక్షంలో 50 మందికి పైగా ఉపాధ్యాయులు పిఆర్టియు లోకి పెద్ద చేరారు.డెమొక్రటిక్ పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మర్రి ప్రభాకర్, ఇబ్రహీంపట్నం మండల ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ పాష, పెదన మండలం డి పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి సురయ్య సుల్తానా ,దుబ్బాక కార్తీక్ డెమొక్రటిక్ పిఆర్టియుకు రాజీనామా చేసి పిఆర్టియు చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధనలు పిఆర్టియు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని రాష్ట్రవ్యాప్తంగా పిఆర్టియు బలమైన సంఘం ఉండటంతో పిఆర్టీయులో ఉపాధ్యాయుల చేరికలు పరంపరం కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నవాబ్ జాని, రాఘవ రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు జికియా, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బాబు,సత్యం,యూసఫ్ సీనియర్ కార్యకర్త సతీష్,మల్లికార్జునరావు,కొత్త హరి శరన్,బాజాని తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు కందుకూరి

### వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు



**విజయవాడ, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. విరేశలింగం పంతులు జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. సాహితీవేత్తగా, సంఘ సంస్కర్తగా కందుకూరి వీరేశలింగం పంతులు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. స్త్రీ జనోద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కీర్తించారు. సాంఘిక దురాచారాలను నిర్మూలించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశారని.. బాల్యవివాహాలను నిర్మూలించడంలో కందుకూరి చేసిన కృషి నిలిచిపోతుందని అన్నారు. అలాగే తెలుగు నాటకరంగానికి వీరేశలింగం అందించిన సేవలు గణనీయమైనవని విష్ణు అన్నారు. 19 వ శతాబ్దిలో బాల్యవివాహాలు, అంటరానితనం వంటి దురాచారాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్న తరుణంలో.. ప్రజల్ని చైతన్యపరిచేందుకు 16 నాటకాలను రచించారన్నారు. కందుకూరి సేవలకు గుర్తుగా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఏప్రిల్ 16 వ తేదీని తెలుగు నాటకరంగ దినోత్సవంగా ప్రకటిస్తూ.. 2007 మార్చిలో జీఓ విడుదల చేసినట్లు గుర్తుచేశారు. అదే ఏడాది తొలిసారిగా తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుకున్నట్లు చెప్పారు. నవల, నాటక రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు సామాజిక స్ఫూర్తిని భావితరాలకు చాటి చెప్పాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా యాక్టివిస్టుపై పోక్సో కేసు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఓ పోక్సో కేసు విషయమై బాలిక తండ్రి టార్గెట్ గా అతని పేరు రాసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన సోషల్ మీడియా యాక్టివిస్టుపై స్థానిక పోలీసులు మంగళవారం రాత్రి కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నానికి చెందిన సోషల్ మీడియా యాక్టివిస్టు పల్లె నరేష్ ఓ బాలిక పోక్సో కేసుకు సంబంధించి ఆమె తండ్రి టార్గెట్ గా పేరు రాసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాడు. దీంతో బాలిక తండ్రి పేరు రాసి తమ పరువుకు భంగం కలిగించాడని బాధితురాలి తల్లి పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వారి ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు సోషల్ మీడియా యాక్టివిస్టు నరేష్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉగాది నంది అవార్డు అందుకున్న బొల్లు వెంకటకృష్ణ గంగాధర్ గురు స్వామి



**కిర్లంపూడి ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**సమాజ హితం కోరి పనిచేసే పలువురు సేవ మూర్తులకు ప్రతి ఏటా ఉగాది పర్వదినాన అందించే ఉగాది నంది అవార్డులు ఈసారి ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ అనే గురుస్వామి సొంతం చేసుకున్నారు. వాస్తవానికి వచ్చి బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ ధర్మవరం గ్రామానికి చెందిన వాడు అయినప్పటికీ మండల కేంద్రం కిర్లంపూడిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా అక్కడ ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ ఎందరో మన్ననలను సొంతం చేసుకున్నారు.అదెలా ఉంచితే దానికి తోడు అందరి బంధువులం అయ్యప్ప సేవకులం అనే స్వచ్ఛంద సంస్థను శబరిమల శ్రీ స్వామి అయ్యప్ప నామకరణంతో ఏర్పాటు చేసి తద్వారా ఏ.బి.ఏ.ఎస్ బృందం సభ్యులు ప్రత్తిపాడు, పిఠాపురం ,పెద్దాపురం, జగ్గంపేట, తుని నియోజకవర్గాల్లో ఎందరో అభాగ్యులను అనాధలను ఆదరిస్తూ వారికి అన్ని విధాల చేయూత అందించి పెద్ద మనుస్సు చాటుకోవడంలో సఫలీకృతమయ్యారు. ఆ సేవలను గుర్తించిన కేంద్ర కమిటీ పెద్దలు ఈ ఏడాది అనగా 2004-2005 నవంబర్ 4 తేదీన శ్రీ దండపాణి గురువు జయంతి వేడుకలుతో పాటు అయ్యప్ప గురు స్వాములను సత్కరించి మరి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడాన్ని దృష్టిలో ఉంచుకొని అందించిన సేవలకు బదులుగా ఈ పురస్కారాన్ని తాను అందుకోనున్నట్లు ఉగాది నంది అవార్డు గ్రహీత బొల్లు వెంకటకృష్ణ గంగాధర్ తెలిపారు. అలాగే ఈ పురస్కారాన్ని తెలంగాణా ప్రభుత్వం గుర్తింపు పొందిన సాంస్కృతిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రముఖ హాస్య నటుడు ఎం. బాబు మోహన్ కేరళ పరుశురాం వంశీకులు శివ తంత్రి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని గంగాధర్ వివరించారు.అలాగే సేవా తత్పరుడు బొల్లు వెంకటకృష్ణ గంగాధర్ కు నంది అవార్డు పురస్కారం అందుకున్నాడన్న సమాచారం తెలుసుకున్న శ్రీ శబరిమల ఆలయ ప్రధాన అర్చకులు మెయిల్ శాంతైన మురళి నంబూద్రి, అలాగే గురుస్వామి దండపాణి కుమారుడు వేలు గురుస్వామి అదేవిధంగా ధర్మవరం గ్రామం పెద్దలు బొల్లు కొండబాబు,దాట్ల అప్పన్న బాబు, అయ్యప్ప స్వాములతోపాటు కిర్లంపూడి పి.హెచ్.సి.వైద్యులు బి.రాంబాబు నాయక్, పి.సాయి హేమాంజలి తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది శుభాకాంక్షలనుతెలియజేశారు.

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 16(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి.మధురవాడ..ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది.యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి.

## అక్షరాల చురకలు



తలదించుకునే రోజు
రాకూడదు ఏనాడు
రావాలోయ్! రారాజు
పౌరుషమే ఈనాడు
జగతిలో చీడపురుగులు
కారాదు చిన్నారులు
దేశభక్తితో నిండాలి
వారి లేలేత మనసులు
అభివృద్ధికవసరమే

ఉడుకు రక్తమున్న యువత
సద్వినియోగం కావాలి
అది మనందరి బాధ్యత
పెద్ద వారి అనుభవం
అందరికీ ఆదర్శం
నిర్లక్ష్యం వదలాలి
బాధ్యతగా ఉండాలి

–గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు

# మధురం"ట్రైలర్ విడుదల చేసిన మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను సక్సెస్ ఫుల్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ విడుదల చేశారు. అనంతరం డైరెక్టర్ వీవీ వినాయక్ మాట్లాడుతూ "ట్రైలర్ చాలా ప్లెజెంట్‌గా ఉంది. మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో బంగార్రాజు ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ మధురం చిత్రం మధురమైన విజయం సాధించి హీరోగా ఉదయ్ రాజ్‌కి, దర్శకుడిగా రాజేష్‌కి, మంచి భవిష్యత్తు రావాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్" అని చెప్పారు.ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, రఘు కుంచె, దర్శకులు విజయ్ కుమార్ కొండా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ "'మధురం' ట్రైలర్ చాలా బాగుంది. టీనేజ్ లవ్ స్టోరీ చూడగానే నా ఫ్లాష్బ్యాక్ గుర్తొచ్చింది. 2008లో నేను ఫస్ట్ డైరెక్షన్ చేసిన సినిమా 'అందమైన మనసులో'. అది పదమూడేళ్ల అమ్మాయి లవ్ స్టోరీ. ఆ టైమ్‌లో సినిమా చూసినవాళ్లంతా పదేళ్ల తర్వాత రావాల్సిన సినిమా అన్నారు. అలాంటి కాన్సెప్ట్‌తోనే ఇప్పుడు ఈ సినిమా రావడం ఆనందంగా ఉంది. ఇలాంటి ప్రయోగాత్మక ప్రేమకథలు రూపొందించడం కత్తిమీద సాములాంటిది. కానీ ట్రైలర్ చూశాక ఎమోషన్ బాగా వర్కవుట్ అయ్యిందని అనిపించింది. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నా. ఇలాంటి చిత్రాలను ఎంకరేజ్ చేస్తే బంగార్రాజు లాంటి కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వస్తారు. టీమ్ అందరికీ గుడ్ లక్" అని అన్నారు.రఘుకుంచె మాట్లాడుతూ "ఈ చిత్రంలోని పాటలన్నీ మధురాతి మధురంగా ఉన్నాయి. ట్రైలర్ కూడా చాలా బాగుంది. 90స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన చిత్రాలన్నీ పెద్ద హిట్ అయ్యాయి. ఈ సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా. ప్రతి ఒక్కరి జీవితంలో ఫస్ట్ లవ్ స్టోరీకి ఒక ప్రత్యేకత ఉంటుంది. అలాంటి కంటెంట్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఉదయ్ రాజ్ హీరోగా మరిన్ని పెద్ద సినిమాలు చేయాలి. తనతోపాటు టీమ్ అందరికీ మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నా"అని అన్నారు.దర్శకులు విజయ్ కుమార్ కొండా మాట్లాడుతూ "ఈ టైటిల్ ఎంత మధురంగా ఉందో.. సినిమా కూడా అంతే మధురంగా ఉంటుంది. తొంభైల కాలంలోని స్వచ్ఛమైన ప్రేమను ఇందులో చూపిస్తున్నారు. ప్రేక్షకులకు చక్కని అనుభూతిని కలిగిస్తుంది. పాటలన్నీ చాలా వినసొంపుగా ఉన్నాయి. హీరో హీరోయిన్స్ బాగా పెర్ఫార్మ్ చేశారు. టీమ్ అందరికీ ఈ చిత్రం మధురమైన హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా"అని అన్నారు.హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ "మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్ గారికి ధన్యవాదాలు. ఆయన సపోర్ట్ మర్చిపోలేనిది. ఇక ఈ సినిమా పూర్తి చేయడానికి బంగార్రాజు గారు చాలా సపోర్ట్ చేశారు. బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా మంచి అవుట్‌పుట్ రావాలనుకున్నారు. డైరెక్టర్ రాజేష్ గారు వెరీ హార్డ్ వర్కర్. నైంటీస్ కథ కావడంతో చాలా కేర్ తీసుకుని రూపొందించారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. డీవోపీ మనోహర్ గారు చక్కని విజువల్స్ ఇచ్చారు. ఈ చిత్రం ఆడియెన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది"అని చెప్పారు.దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ "ఈ కథను ఎంత బాగా రాసుకున్నానో.. అంతే చక్కని టీమ్ కుదిరింది. హీరో ఉదయ్, హీరోయిన్ వైష్ణవి చాలా బాగా నటించారు. కెమెరామేన్ మనోహర్ గారు మంచి విజువల్స్ అందించారు. వెంకీ వీణ సంగీతం అందర్నీ అలరిస్తుంది. ప్రొడ్యూసర్ బంగార్రాజు గారు చేసిన సపోర్ట్‌తో బెస్ట్ అవుట్‌పుట్ వచ్చింది. అలాగే నాకు సహకరించిన టీమ్‌కు, ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్ గారికి థ్యాంక్స్"అని చెప్పారు.హీరోయిన్ వైష్ణవి సింగ్ మాట్లాడుతూ.."ఇదొక యూత్ ఫుల్ ఎంటర్టైనర్. ఇందులోని నా క్యారెక్టర్ అందరికీ నచ్చుతుంది. ఉదయ్ రాజ్ చాలా సపోర్ట్ చేశారు. ఇలాంటి మంచి కాన్సెప్ట్ లో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్" అని చెప్పారు. నిర్మాత యం బంగార్రాజు మాట్లాడుతూ.. "ఈ చిత్రం చాలా మధురంగా ఉంటుంది. కొత్త నిర్మాతను అయినా ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేశారు. సినిమా ప్రతి ఒక్కరికీ నచ్చేలా ఉంటుంది. అలాగే మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్ గారికి ధన్యవాదాలు"అని చెప్పారు. తమను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్ చెప్పారు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మహేంద్ర. నటులు జెమిని సురేష్, కిట్టయ్య, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు. నటీనటులు ; ఉదయ్ రాజ్, వైష్ణవీ సింగ్, బస్ స్టాప్ ఫేం కోటేశ్వర రావు, కిట్టయ్య, ఎఫ్ ఎం బాబాయ్, దివ్య శ్రీ, సమ్మ్యు రెడ్డి, జబర్దస్త్ ఐశ్వర్య, ఉష, అప్పు, రామ్ తదితరులు

# మృణాల్ మినీ వైట్ డ్రెస్ లుక్ అదుర్స్



2012లో బుల్లి తెరపై ముజ్సే కుచ్ కెహ్తీ...యే ఖామోషియాన్ సీరియల్‌తో సర్‌ప్రైజ్ చేసిన ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. తక్కువ సమయంలోనే బాలీవుడ్ దృష్టిని ఆకర్షించింది. హిందీ సినిమా ఇండస్ట్రీలో 2018లో ఎంట్రీ ఇచ్చింది. అంతకు ముందు అంటే 2014లో హాలో నందన్ తో మరాఠీ సినిమాలో నటించింది. మరాఠీలో 2014లో మూడు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత వరుసగా హిందీ సినిమాల్లో నటించింది. మరాఠీ సినిమాలో నటించిన తర్వాత దాదాపు నాలుగు ఏళ్లకు హిందీ సినిమాలో నటించే అవకాశాన్ని మృణాల్ సొంతం చేసుకుంది. బాలీవుడ్‌లో 2018 నుంచి 2021 వరకు సినిమాల్లో నటించింది. కానీ ఒక్క సినిమాతోనూ హిట్ కొట్టలేకపోయింది.బాలీవుడ్‌లో అడపా దడపా ఆఫర్లు వచ్చినా హిట్ కొట్టక పోవడంతో కెరీర్‌లో నిలదొక్కుకోవడం కష్టమే అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా ఈ అమ్మడికి టాలీవుడ్ నుంచి సీతారామం సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. తెలుగులో సీతారామం సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా మారింది. తెలుగులో ఈమె వరుసగా రెండు విజయాలను సొంతం చేసుకోవడంతో ఆ తర్వాత ఈ అమ్మడు చేసిన సినిమాలు మంచి క్రేజ్ క్రియేట్ అయింది. ఒక వైపు సౌత్‌లో సినిమాలు చేస్తూనే మరో వైపు బాలీవుడ్‌లోనూ ఈ అమ్మడు సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తుంది.ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 14 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు పలు బ్రాండ్స్‌కి అంబాసిడర్‌గా వ్యవహరించడంతో పాటు, పలు ప్రముఖ మ్యాగజైన్‌లపైనా కనిపిస్తూ వస్తుంది. తాజాగా కాస్మోపాలిటన్ ఇండియా మ్యాగజైన్ కోసం ఈ అమ్మడు కవర్ ఫోటోకు స్టిల్స్ ఇచ్చింది. వైట్ డ్రెస్‌తో విభిన్నమైన బ్యాక్‌గ్రౌండ్‌లో మృణాల్ కెమెరాకు ఫోజ్ ఇచ్చి సర్‌ప్రైజ్ చేసింది. మినీ డ్రెస్‌లో మృణాల్ ను చూస్తూ ఉంటే అలాగే చూస్తూ ఉండాలని ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మృణాల్ మరింత అందంగా కనిపిస్తుంది అంటూ ఆమె అభిమానులు, ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు.మహారాష్ట్రలోని ధూలేలో జన్మించిన మృణాల్ ఠాకూర్ వసంత్ విహార్ స్కూల్‌లో చదివింది. చదువుకునే సమయంలోనే ఈమెకి బుల్లి తెరపై కనిపించే అవకాశం దక్కింది. గ్రాడ్యుయేషన్ చేయకుండానే కాలేజ్‌ని మధ్యలో విడిచి పెట్టింది. ప్రస్తుతం తెలుగులో ఈమె అడవి శేష్‌తో కలిసి డెకాయిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా కోసం ఆమె ఫ్యాన్స్‌తో పాటు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈమె హిందీలో సన్నాఫ్ సర్దార్, పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, తుమ్ హెూ తో సినిమాల్లో నటిస్తోంది. తెలుగులో ఈమెకు మరిన్ని ఆఫర్లు వస్తున్నాయి. కానీ ప్రస్తుతం బాలీవుడ్‌పైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది.

# దేశంలోనే ఫోర్త్ ఎస్టేట్ గా మీడియా రంగం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, ఏప్రిల్ 16 (వార్తా ప్రభ)** దేశంలోనే ఫోర్త్ ఎస్టేట్ గా మీడియా రంగం అనిప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్అన్నారు. బుధవారంవేములవాడ పట్టణంలోనీ ప్రెస్ క్లబ్ నూతన భవనం( ఐజేయు ) ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు వి రా హత్ అలీ కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూదేశంలోనే ఫోర్త్ ఎస్టేట్ గా మీడియా రంగం ఉందని, పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటారన్నారు.ఆనాడు స్వతంత్ర ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని, పాత్రికేయులు సమాజంలో అణచివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాలకు అండగా ఉంటూ నిజలను నిర్భయంగా సమాజానికి అందిస్తున్నారన్నారు.పాత్రికేయులు ఒక్కొక్కరు 100 మందితో సమానం అని, పాత్రికేయులతో 1987 నుంచి నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.నా రాజకీయ జీవితంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని,నేను ఎమ్మెల్యేగా గెలవడంలో పాత్రికేయుల పాత్ర ప్రత్యేకమైనదన్నారు.ఆ గెలుపులో భాగస్వామ్యమైన పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేయడం జరుగుతుందని, పేద ప్రజలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తితే మీ కలం ద్వారా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేలా చేయాలని కోరారు. నా గెలుపులో పాత్రికేయుల పాత్ర మరువలేనిది అన్నారు. ప్రెస్ క్లబ్ ను మరింత ముందుకు తీసుకోపోటా నా వంతు సాయం చేస్తానని అన్నారు.నేను పౌరసత్వంపై పోరాటం చేస్తున్నప్పుడు నాకు పార్టీ నాయకులు, స్నేహితుల శ్రేయోభిలాషులతో పాటు పాత్రికేయులు మనోధైర్యాన్ని కల్పించారు.మీడియా మిత్రుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా వారికి అండగా ఉంటానని, వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూ గురి మహేష్, ఐజేయు జిల్లా అధ్యక్షులు దండి సంతోష్, కార్యదర్శి కాంబోజి ముత్యం, సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ మన్నన్, జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి అనుగ్రహం కోసం ఇంటి దగ్గర ఏ దిశలో, ఎక్కడ దీపాలు పెట్టాలంటే..



అక్షయ తృతీయ పండగను హిందువులు ఘనంగా జరుపుకుంటారు. ఈ రోజున లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంపద, శ్రేయస్సు కోసం ఇంట్లో దీపాలు వెలిగించడం చాలా ముఖ్యం. ఉత్తర దిశలో ప్రధాన ద్వారం దగ్గర దీపం వెలిగించడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుందని.. ఇంట్లోకి లక్ష్మీదేవి వస్తుందని.. పూర్వీకుల ఆశీస్సులు లభిస్తాయని విశ్వాసం.ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో శుక్ల పక్షంలో తృతీయ రోజున అక్షయ తృతీయ జరుపుకుంటారు. ఈ సంవత్సరం 2025 అక్షయ తృతీయ పండగను ఏప్రిల్ 30 న జరుపుకోనున్నారు. సంపదకు అధిపతి అయిన లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి ఈ రోజున బంగారం, వెండి నగలు కొనడం ఆచారం. బంగారం, వెండి కొనడం వల్ల ఇంటికి సంపద, శ్రేయస్సు వస్తుందని చాలా మంది నమ్మకం. వీటిని కొనడమే కాదు ఈ ప్రత్యేక రోజున దీపాలు వెలిగించడం కూడా ముఖ్యం. శాశ్వత ప్రయోజనాలను పొందాలంటే అక్షయ తృతీయ రోజున మీ ఇంట్లో దీపం ఎక్కడ వెలిగించాలో ఈ రోజు తెలుసుకుందాం..ఇంటి ఉత్తర దిశను సంపదకు అధిపతి అయిన కుబేరుడు, లక్ష్మీ దేవి దిశగా పరిగణిస్తారు. అక్షయ తృతీయ రోజున ఇంట్లో ఈ దిశలో దీపం వెలిగించడం వల్ల సంపద, శ్రేయస్సు, ఆనందం, శాంతి లభిస్తాయని నమ్ముతారు.ఇంట్లో త్రాగునీరు నిల్వ ఉంచడానికి వంటగదిలో ఒక ప్రత్యేక స్థలం ఉంటుంది. అక్షయ తృతీయ సాయంత్రం ఇక్కడ కూడా దీపం వెలిగించండి. ఇలా చేయడం ద్వారా మీ పూర్వీకుల ఆశీస్సులు మీపై ఉంటాయని, భవిష్యత్తులో వచ్చే ఇబ్బందులు తొలగిపోతాయని నమ్ముతారు. మీ ఇంటి ఆవరణలో బావి, చెరువు లేదా ఇతర నీటి వనరులు ఉంటే అక్కడ కూడా దీపం వెలిగించాలి. నీటి వనరుల దగ్గర దీపాలు వెలిగించడం ప్రకృతికి, దేవతలకు కృతజ్ఞతను వ్యక్తపరిచే ఒక మార్గం.అక్షయ తృతీయ సాయంత్రం, ఇంటి ప్రధాన ద్వారం రెండు వైపులా నెయ్యితో చేసిన మట్టి దీపాలను వెలిగించండి. ఇక్కడి నుండే లక్ష్మీ దేవి ఇంట్లోకి అడుగు పెడుతుందని నమ్మకం. వెలుతురు, పరిశుభ్రత ఉన్న చోట మాత్రమే లక్ష్మీ దేవి నివసిస్తుంది. ఇక్కడ దీపం వెలిగించడం వల్ల సంపద, శ్రేయస్సు పెరుగుతుందని నమ్మకం.

# పాపాలు చేసే వారికి గరుడ పురాణం ప్రకారం విధించే దారుణమైన శిక్షలు ఇవే..

హిందువులు కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతారు. మనిషి చేసే మంచి చెడుల ఆధారంగా ఫలితాలు ఉంటాయని విశ్వాసం. ఇదే విషయాన్ని అష్టాదశ మహా పురాణాల్లో ఒకటి అయిన గరుడ పురాణంలో పేర్కొన్నారు. శ్రీ మహా విష్ణువు తన భక్తుడైన గరుత్మంతుడికి ప్రసాదించిన ఈ పురాణానికి విష్ణువే అధిపతి. గరుడ పురాణం మరణం తరువాత ఆత్మ ప్రయాణం.. కర్మలనుసరించి విధించే రకరకాల శిక్షలను చెప్పింది.ఎవరి జీవితం అయినా మెరుగుపడాలంటే లేదా ఎవరైనా సరైన మార్గంలో నడవాలని కోరుకుంటే..వారిని గరుడ పురాణాన్ని చదవమని తరచుగా చెబుతారు. ఎందుకంటే గరుడ పురాణంలో మరణానంతర జీవితంలో మానవునికి జరిగే ప్రతిదాని గురించి వివరణ లేదా 'వర్ణనం' ఉంది. అది వారి కర్మ ఫలాలు కావచ్చు లేదా వారి పాపాలకు శిక్షలు కావచ్చు.. ప్రతిదీ గరుడ పురాణంలో ప్రస్తావించబడింది. వాస్తవానికి వివిధ పాపాలకు సంబంధించిన 28 రకాల నరకాలు, శిక్షలు గరుడ పురాణంలో ప్రస్తావించారు. అయితే ఈ రోజు మానవుడు చేసే పాపాలకు పడే శిక్షలలో ఏడింటి గురించి తెలుసుకుందాం..ఒకరి భావాలతో ఒకరు ఆడుకునేవారు.. ఇతరుల నమ్మకాన్ని మోసం చేసేవారు. లేదా ఇతరులను మోసం చేసి దొంగిలించే వారు తమిస్రమానికి వెళ్లాల్సి ఉంటుందని చెబుతారు. అక్కడ యమ ధర్మ రాజు మనుషులు తమ పాపాలకు పశ్చాత్తాపపడే వరకు వారిని కొరడాతో కొట్టి కొట్టి హింసిస్తారు. తమిస్రమంలో ఆత్మలను కట్టివేసి కొరడాతో కొడుతూ విశ్రాంతి లేదా ఉపశమనం లేకుండా చేస్తారని గరుడ పురాణంలో పేర్కొన్నారు. యమదూతలు కాలపాశంతో కట్టేసే చిమ్మచీకటి నరక కూపాన్నే తమిస్రం అంటారు.రురు అంటే భయంకరమైన విషనాగు అని అర్థం. యమ ధర్మ రాజు మరణాంతరం ఆత్మలను విచారించే మరో సాధారణ పాపం దొంగతనం. ఇతరుల సంపద, ఆస్తి, వనరులు, డబ్బు లేదా వారి వ్యక్తిగత లాభానికి సహాయపడే ఏదైనా వస్తువును దొంగిలించిన పాపి 'రౌరవం' వైపు వెళ్తాడు. రౌరవంలో ఇలాంటి వ్యక్తుల ఆత్మలను విష నాగులు శిక్షిస్తాయని చెబుతారు.సాధు జంతువులను చంపి తినే వారిని కుంభీపాకం ద్వారా శిక్షిస్తారు. అక్కడ వారు అమాయక జంతువులను శిక్షించినట్లే శిక్షించబడతారు. పాపులను జంతువులతో వ్యవహరించినట్లుగా వేడి నూనెలో ఉడకబెట్టారు. ఈ నరకం చాలా భయంకరంగా ఉంటుంది. కణకణలాడే రాగిపాత్రలాగా ఉంటుంది. పైనుంచి సూర్యుడు, కింద భగ్గున మండుతున్న మంటతో ఆ రాగి కొలిమి విపరీతంగా వేడెక్కి ఉంటుంది. అందులో పాపులను వేసి శిక్షిస్తారు.ఇంటికి వచ్చిన అతిథులును ఆదరించకుండా.. వారికీ కనీసం తినడానికి పానీయాలు, ఆహారం అందించని వారికీ క్రిమిభోజనం పెడతారు. ఇది క్రిమికీటకాలతో నరకం నిండి ఉంటుంది. అతిథులకు పెట్టకుండా తినేవారిని, ఎదుటి వాళ్ళను సొంత పనులకు, స్వార్థ ప్రయోజనాలకు వాడుకుని అవసరం తీరాక విసిరిపారేసే వాళ్ళను ఇక్కడికి తీసుకువచ్చి క్రిమికీటకాలకు ఆహారంగా పడేస్తారు.తమ అధికారాన్ని దుర్వినియోగం చేసేవారిని, ఇతరులకు సహాయం చేయని.. పౌరుడిగా తమ బాధ్యతలలో విఫలమైన వ్యక్తులకు అంధకుపం నరకంలో బాధిస్తారు.

# ఈనెల 21న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ ని విజయవంతం చేయండి

## ఉద్యమకారుల మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న



**దంతాలపల్లి,ఏప్రిల్ 16 (వార్తా ప్రభ):** ఈనెల 21న హైదరాబాద్లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల దంతాలపల్లి మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లీనరీ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రు.25000 పెన్షన్, కమిటీని ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లీనర్ కి ఉద్యమకారులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ఉపాధ్యక్షుడు మార్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్,సుతారపు అర్జున్, నెల్లూరు యాకయ్య,గంధసిరి లక్ష్మయ్య,వెంకట్ రెడ్డి,సామాజిక విద్యావేత్త సేను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒడుగు తులసిరావుకే మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ పీఠం.....



**కృత్తివెన్ను ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** కృత్తివెన్ను మండలానికి చెందిన ఒడుగు తులసిరావు ఎంతో ప్రతిష్టాత్మకమైన మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠం దక్కించుకున్నారు. బుధవారం నాడు నియామక ఉత్తర్వులు వెలుపడ్డాయి. కాగిత కుటుంబానికి నమ్మిన బంటులా, కృత్తివెన్ను మండలానికి పార్టీ పరంగా సేవలు అందిస్తూ ఉన్న ఆయనకు తగిన గుర్తింపు లభించిందని, ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు. అగ్నికుల క్షత్రియ కమ్యూనిటీ కి సంబంధించిన ఓడుగు తులసీరావు అన్ని కులాల వారితో సత్ సంబంధాలు ఉండడమే ఈ పదవి ఆయనను వరించింది. తన మీద నమ్మకంతో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి తాను అర్హుడని నమ్మి, తనకు కేటాయించినందుకు పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవితో తనకు పార్టీ పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. తులసిరావుకు చైర్మన్ పదవి వరించిన సందర్భంగా పార్టీలకు అతీతంగా ఆయనకు కూటమి నియోజకవర్గ ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాళ్ళ దొంగబాబు కాంస్య విగ్రహా ఏర్పాటుకు శంకుస్థాపన



**కాకినాడ ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** కిర్లంపూడి తెలుగు దేశం పార్టీ నాయకుడు, ప్రజాభిమాని స్వర్గీయ కాళ్ల దొంగబాబు విగ్రహం ఏర్పాటు చేసేందుకు స్థానిక టిడిపి నాయకులు జగపతి నగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, మండల తెదేపా అధ్యక్షుడు చదరం చంటిబాబు, మాదిరెడ్డి ప్రభాకర్ రావు, తూము కుమార్, కుర్ల చిన్నబాబు పలువురు టిడిపి నాయకులతో కలిసి ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎదురుగా గల ఖాళీ స్థలంలో శంకుస్థాపన చేశారు.కాకినాడ పార్లమెంట్ పరిధిలోని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో 7 అడుగుల కాంస్య విగ్రహాన్ని కొత్తపేటకు చెందిన శిల్పి వడియార్ సిద్ధం చేస్తున్నారని ఈ విగ్రహం అతి తొందరలో నెలకొల్పేందుకు ఏర్పాటు జరుగుతున్నాయని దొంగబాబు కుమారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు దొంగబాబు అభిమానులు, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా..యువకుడి మృతి

**సిద్దిపేట, ఏప్రిల్ 16 (వార్తాప్రభ ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పోతారం (జే) గ్రామంలో బుధవారం తెల్లవారుజామున విషాద ఘటన చోటుచేసుకుంది. ట్రాక్టర్ బోల్తాపడి లింగాల భాను అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ ఇంజన్ మధ్యలో భాను శరీరం మొత్తం ఇరుక్కుపోయింది. తలభాగం మాత్రమే బయటకి కనబడడంతో జెసిబి సహాయంతో ట్రాక్టర్ ను పైకి లేపి భాను మృతదేహాన్ని బయటకు తీశారు

## గుడివాడ మం॥లో 834 మట్టి నమూనాల సేకరణ లక్ష్యం -ఏడీఏ ఎన్ రమాదేవి



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలంలో 834 మట్టి నమూనాల్ని సేకరించాలనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వ్యవసాయ శాఖ ఏడీఏ ఎన్. రమాదేవి తెలిపారు. బుధవారం మండలంలోని లింగవరం గ్రామంలో మట్టి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ లింగవరం గ్రామంలో 70 మట్టి నమూనాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఇప్పటికే 25 నమూనాలు సేకరించినట్లు పేర్కొన్నారు. భూమిలో ఎలాంటి పోషకాలు ఉన్నాయి ? ఇంకా ఏమి అందించాలో తెలియాల్సి ఉంటుందన్నారు. అది కేవలం భూసార పరీక్షల ద్వారా మాత్రమే తెలుస్తుందన్నారు. కావున మండలంలోని రైతులు మట్టి నమూనాల సేకరణకు సహకరించాలనీ కోరారు. ఎంఏఓ బి. అనంతలక్ష్మి మాట్లాడుతూ తీసిన మట్టి నమూనాలను గుడివాడ మార్కెట్ యార్డ్‌లో గల సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ నందు పరీక్షించి హెల్త్ కార్డును జారీ చేయబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ వి. అనిత, గ్రామ రైతులు గాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోలుకొండ హరికృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణి అభినందనీయం



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** బుధవారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఎంటర్ప్రైజెస్ ప్రోప్రైటర్ పల్లపోతు వెంకట నాగబాబు సహకారంతో స్థానిక బంటుమిల్లి రోడ్ లోని పెద శివాలయం వద్ద మజ్జిగ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏ.డి.ఏ ఎన్. రమాదేవి, ఎం.ఏ.ఓ. బి. అనంత లక్ష్మి లు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మజ్జిగ పంపిణీ చేస్తూ.. ఎండలో పాదచారులుగా వెళుతున్న వారికి దాహార్తిని తీరుస్తూ తన వంతు సేవా కార్యక్రమం చేస్తున్న నాగబాబుని అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగాధరరావు, పుట్టి రాజు, దొండపాటి అర్జున్, మరగాని సాయి, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల మునీంద్ర, జాజుల తాతారావు, రామకృష్ణ, సురేష్, చల్లపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యం : లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి ఎల్లప్పుడు పరిపూర్ణం గా ఉంటుందని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు లంక బాబు సురేంద్ర మోహన్ బెనర్జీ అన్నారు. వీరవల్లి తెలుగు దేశం పార్టీ నూతన అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా మరోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వీరవల్లి సొసైటీ అధ్యక్షులుగా పలుమార్లు పనిచేసిన ఆయన సొసైటీ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళారు. ఎన్టీఆర్ అభిమానిగా తెలుగుదేశం పార్టీ లో ప్రారంభం నుండి సేవలందిస్తున్న సురేంద్ర మోహన్ బెనర్జీ గత 8 సంవత్సరాలుగా వీరవల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పనిచేస్తున్నారు.. సురేంద్ర మోహన్ బెనర్జీ అధ్యక్షులుగా అజయ్ కార్యదర్శిగా మరో 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అమలాపురంలో కోనసీమ ఆక్వా రైతుల సమావేశం

● సమస్యల చర్చ, సంఘటిత పోరాటానికి నిర్ణయం



**అమలాపురం,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని క్షత్రియ పరిషత్ వద్ద ఆక్వా రైతులు ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్వా రైతులు పాల్గొని, తమ ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. రొయ్యల సాగుదారులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ముఖ్యంగా ఎగుమతి సుంకాలు, ఫీడ్ ధరల పెరుగుదల, విద్యుత్ సమస్యలు, మరియు వ్యాపారుల సిండికేట్ వల్ల కలిగే నష్టాలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటికి పరిష్కారం కనుగొనేందుకు సంఘటితంగా పోరాటం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోనసీమ ఆక్వా రైతు సంఘం నూతన అధ్యక్షుడిగా దెందులూరి సత్తిబాబు రాజును, ప్రధాన కార్యదర్శిగా త్సవటపల్లి మణికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. సమావేశంలో కీలక నిర్ణయంగా, జిల్లాలోని ప్రతి మండలం నుండి ఐదుగురు రైతులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ కమిటీలు రైతుల సమస్యలను సమన్వయంతో సేకరించి, వాటిని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారుల వద్ద ప్రతిపాదనల రూపంలో అందజేయనున్నాయి. ఈ చర్య ఆక్వా రైతుల ఐక్యతను బలోపేతం చేసి,వారి హక్కుల కోసం బలమైన గొంతుకగా మారనుంది. ఈ సమావేశం ఆక్వా రైతులలో కొత్త ఆశలను రేకెత్తించింది. మేము ఒక్కటై పోరాడితే మా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని గట్టి నమ్మకం ఉంది అని ఆక్వా రైతు సంఘ నాయకులు త్సవటపల్లి నాగ భూషణం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో ఈ కమిటీలు రైతుల డిమాండ్లను ప్రభుత్వం వద్ద ఎలా ఉంచుతాయనేది ఆసక్తికరంగా మారింది. ఈ సమావేశంలో దెందులూరి సత్తిబాబు రాజు,త్సవటపల్లి నాగభూషణం,దాట్ల పృథ్వీరాజ్,యాళ్ల వెంకటానందం, నానిరాజు, బండిగుప్తాపు పాండురంగ,పోలిశెట్టి శివాజీ,యాళ్ల రవికుమార్,సత్తి శ్రీను, మోటూరి నాని తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద నివారణ చర్యలు - కరపత్రముల పంపిణీ

● కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవములు -2025 ● అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది..





**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ గుడివాడ వారీ అగ్నిమాపక వారోత్సవములు ఏప్రిల్ 14-20 సురక్షిత భారత దేశానికి ఐక్యమవ్వండిలో భాగంగా మూడవ రోజు (బుధవారం) పట్టణములో మానస సరోవరం అపార్ట్మెంట్ మరియు ప్రశాంతి అపార్ట్మెంట్, రాజేంద్ర నగర్, గుడివాడ పట్టణం నందు అగ్ని ప్రమాదాలు వాటిని నియంత్రించే పద్ధతులపై ప్రత్యక్ష ప్రయోగము ద్వారా తెలియజేసి అపార్ట్ మెంట్ వాసులకు మరియు నాగవరప్పాడు గ్రామ నివాస గృహ వాసులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి స్థానికులకు కరపత్రములు పంపిణీ చేశారు. అలాగే అగ్ని ప్రమాదములు జరిగినపుడు అగ్ని ప్రమాద కారకము గుర్తించి దానిపై తగిన నివారణ చర్యలు, గ్యాస్ సిలెండర్ వాడకము గూర్చి వాటి వల్ల వచ్చే ప్రమాదములు ప్రయోగపూర్వకముగా తెలియజేశారు. అగ్నిప్రమాదాన్ని గమనించిన వెంటనే ప్రతి ఒక్కరు ఒక క్రమ పద్ధతిలో అత్యవసర బహిరంగ ప్రదేశము నందు హాజరు కావలెను. ముఖ్యంగా అగ్ని ప్రమాద సమయములో లిఫ్ట్ లను వాడరాదు, మెట్ల మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలన్నారు. అగ్ని ప్రమాదము జరిగినప్పుడు అంగ వైకల్యము గలవారు మరియు పెద్దవారు, చిన్న పిల్లలను ముందుగా సురక్షితముగా బయటకు తీసుకోనిరావలెను. విద్యుత్త్ ప్రమాదాల పై నీటిని వాడరాదని పొడి ఇసుకను / డ్రై కెమికల్ పౌడర్ ను వాడవలేనన్నారు. గుడివాడ అగ్నిమాపక కేంద్రములో ఏర్పాటు చేసిన అగ్నిమాపక పరికరములు ప్రదర్శన శాల ను స్థానిక పట్టణము నందు గల స్థానిక ప్రజలకు అగ్ని ప్రమాద నివారణ చర్యలు తెలియజేసి కరపత్రములు అందజేశారు.

## గుడివాడ వీ.కే.ఆర్ అండ్ వీ.యన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో "గ్రాడ్యుయేషన్ డే"





**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక ఏలూరు రోడ్ లోని వీ.కే.ఆర్ అండ్ వీ.యన్.బి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల ఆడిటోరియమ్ లో "గ్రాడ్యుయేషన్ డే" ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐ.సి.టి అకాడమి హెడ్ ఎస్.దినకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు సాంకేతిక నైపుణ్యాలు పొందించుకోవాలన్నారు. ఉపాధిని సృష్టించే వారీగా ఎదిగేందుకు తమని తాము తీర్చిదిద్దుకోవాలన్నారు. ఉపన్యాసం అనంతరం బీ.టెక్ ఆఖరి సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుఏట్ పట్టాలను అందజేశారు. వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండ రామయ్య మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు యూనివర్సిటీ పాఠ్యాంశాలతో పాటు వారి వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చెందేలా పర్సనాలిటీ డెవలప్ మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ లాంగ్వేజస్, వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికీ విద్యాతో పాటు ఉద్యోగ అవకాశాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి.ప్రసాదరావు, డీన్స్, విభాగాధిపతులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రాడ్యుయేషన్ డే కన్వీనర్ గంజి వెంకటరత్నం వందన సమర్పణ చేయగా, వక్తలుగా ఎమ్.బి.ఏ డిపార్ట్మెంట్ అధ్యాపకులు సుష్మిత, శ్రావణి లు వ్యవహరించారు.

## పోషకాహార పక్షోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలపరిషత్ కార్యాలయం లో బుధవారం పోషకాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు. గర్భవతులు,బాలింతలు,బరువు తక్కువ పిల్లల తల్లిదండ్రులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వెయ్యి రోజుల సంరక్షణలో గర్భవతులు మరియు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఆరోగ్య సలహాలు అలాగే గర్భిణీగా ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల సహకారం మరియు బిడ్డ పుట్టిన తర్వాత తల్లిపాలు మాత్రమే తాగించడం,అలాగే బిడ్డలకు ఆరు నెలలు నిండినప్పటి నుండి అదనపు ఆహారం ఇవ్వడం అలాగే అంగన్వాడీ సెంటర్లలో ప్రతినెల గర్భవతులు మరియు పిల్లలకు వారి తల్లిదండ్రులు తప్పక ఎత్తు బరువులు తీయించి పిల్లల పెరుగుదల ఎలా ఉన్నది, ఈ విషయాన్ని అవగాహన చేసుకోవాలని అలాగే బరువు తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఆ పిల్లల్ని ఎన్ ఆర్ సి లో జాయిన్ చేసి వారిని ఆరోగ్య వంతులుగా చేయాలని,పిల్లలకు ఫాస్ట్ ఫుడ్స్ లాంటివి అందించకూడదని అలాగే భోజనం పెట్టేటప్పుడు పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వద్దని మొదలైన విషయాలు ఎమ్మెల్యే వివరించడం జరిగింది,తదుపరి గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, సిడిపిఓ లక్ష్మి భార్గవి,ఏ సి డి పి ఓ నాగమణి, మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి,ఎంపీడిఓ జి. శ్రీను, సూపర్వైజర్స్ ఉషారాణి,షేక్ బేబీ,జాన్,రజిని,జ్వాల మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.సి సంక్షేమానికి దండిగా నిధుల కేటాయింపు

● మునుపెన్నడు లేని విధంగా సంక్షేమ పథకాల అమలు ● తెదేపా మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్



**నందిగామ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వంలో కార్పొరేషన్లు కేవలం ప్రకటనలకు, వైసీపీ నాయకులకు రాజకీయ ఉపాధి కల్పనకే పరిమితమయ్యానీ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్ విమర్శించారు. బుధవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వీరంకి వీరస్వామిన్ మాట్లాడుతూ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాకతో బీసీ కార్పొరేషన్లకు పూర్వవైభం వచ్చిందని ఆశాభావం వ్యక్తపరిచారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి బీసీ కులాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నిధులు కేటాయిస్తూ వస్తున్నారని 2024 -25 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీలకు రూ 39007 కోట్లు,2025బి 26 బడ్జెట్లో బీసీలకు రూ 45 వేల కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబునాయుడురకే దక్కిందని ఈ సందర్భంగా వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఒకవైపు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మరోవైపు అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నారని వీరాస్వామిన్ కొనియాడారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఆ బాధ్యత బీసీ నాయకులుగా మనందరిపై ఉన్నదని వీరాస్వామిన్ గుర్తు చేశారు.బీసీ రక్షణ చట్టాన్ని త్వరలో తీసుకొస్తారని చట్ట సభల్లో బీసీలకు 33% మేరా సీట్లు కేటాయింపు పై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రాన్ని పంపారని వీరాస్వామిన్ తెలిపారు.నామినేటెడ్, స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కు చర్యలు తీసుకుంటున్నారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు బీసీ నాయకులు మన బీసీలకు తెలియజేసి పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా మనమందరం కలిసికట్టుగా పనీ చేయాలని వీరంకి వీరాస్వామిన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి శ్రీపవన్ కళ్యాణ్,బిజెపి నాయకులకు రాష్ట్ర బీసీ ప్రజల తరఫున వీరస్వామిన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహావీర్ మెమోరియల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ జి జయలక్ష్మి తెలిపారు.తమ కళాశాల లో ఉన్నటువంటి విద్యార్థులు అసాధారణ ప్రతిభ చూపి కార్పొరేట్ కళాశాల లకు దీటుగా రాణించడం ఎంతో సంతోషంగా ఉందని కళాశాల సెక్రటరీ షా లలిత్ కుమార్ జైన్ పేర్కొన్నారు. బాగా చదువుకునే పేద విద్యార్థులకు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని చెప్పారు.ఏ పూజిత (ద్వితీయ యమ్ ఇ సి )972/1000,యస్ జగదీశ్వరి (ద్వితీయ యమ్ పి సి ) 970/1000,యస్ రాధా కృష్ణ (ద్వితీయ యమ్ పి సి) 970/1000,యస్ కె అఫ్రిన్ (ద్వితీయ సి ఇ సి )947/1000,పి సామంత్ ( ప్రథమ సి ఇ సి )460/500,జి నందిని (ప్రథమ యమ్ పి సి )450/470,మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం లో 400 కు పైన, ద్వితీయ సంవత్సరం లో 900 కు పైన మార్కులు సాధించిన విద్యార్థులు అత్యధికంగా తమ కళాశాల లో వున్నారని ప్రిన్సిపాల్ గారు చెప్పారు. జ్ఞానం అనేది ఎవరూ సొత్తు కాదని, కష్టపడే తత్వం, క్రమశిక్షణ, అంకిత భావం, ముందస్తు ప్రణాళిక వంటివి అలవరచుకుంటే ప్రతి ఒక్క విద్యార్థి మంచి విజయాలు సాధించి జీవితాలలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని సెక్రటరీ గారు చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల లో ఈ రోజు యాజమాన్యం ఘనంగా సత్కరించారు.

## సి-ఎంఏఎంతో పోషకాహార లోపం నివారించవచ్చు - సిడిపిఓ విజయ పోరెన్స్



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** నాగవరప్పాడు -4 అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పోషకాహార పక్షోత్సవాలకు ముఖ్య అతిథిగా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి (సిడిపిఓ) ఏ. విజయ ఫోరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (సిఎంఏఎం) గురించి అవగాహన కల్గించారు. ప్రతి పిల్లవాడు బరువు తూచికొని ఆ పిల్లవాడు సిఎంఏఎం లో ఉన్నడా లేదా అని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ యాక్టివిటిస్ గురించి చర్చించారు. ముఖ్యంగా వయస్సు తగ్గ బరువు ప్రతి బిడ్డ వుండాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కే. నాగజ్యోతి, హెడ్ మాస్టర్ జి. సుధారాణి, స్కూల్ టీచర్ ఎం. రమణా, ఏఎన్‌ఎం ఎం ఉదయ, ఎంఎస్‌కే జె స్పందన, అడ్మిన్ ఏ. వల్లి, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ ఏ.వాణిశ్రీతో పాటు స్థానికులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా కందుకూరు వీరేశలింగం జయంతి



**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** తెలుగు భాష వికాస సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కేటీఆర్ కళాశాల రోడ్డులోని సత్య సాయి సేవా సమితి మందిరంలో కందుకూరి వీరేశలింగం మరియు చార్లీ చాప్లిన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగస్థలం సీనియర్ నటులు బండారు రాధాకృష్ణ, ప్రముఖ రచయిత్రి పుట్టి నాగలక్ష్మి లు హాజరయ్యారు. తొలుత వీరేశలింగం చార్లీ చాప్లిన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాల రంగస్థలం అనుభవం కలిగిన లోయ రాధాకృష్ణకు కీర్తిశేషులు కందుకూరి వీరేశలింగం నాటక కళా పురస్కారాన్ని అందజేశారు. అనంతరం బండారు రాధాకృష్ణ మాట్లాడుతూ కందుకూరి వీరేటి లింగం చార్లీ చాప్లిన్ నాటక రంగ అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో సమితి సమన్వయకర్త డి ఆర్ బి ప్రసాద్, ఎన్.జి.జి.ఓ జిల్లా నాయకులు షేక్ ఫరీద్ భాష, నటులు నరసింహారావు, చార్లీ చాప్లిన్ క్లబ్ వ్యవస్థాపకులు నరహరిశెట్టి ప్రసాద్, మట్టా రాజా, పీవీ సత్యనారాయణ, ఏవీఎస్ ప్రసాద్, ఎస్ మల్లిక్, విన్నకోట బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములకు నివాళులు అర్పించిన పట్టణ ఆర్యవైశ్యులు



**నందిగామ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** బుధవారం స్థానిక గాంధీ సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఖ్య ప్రముఖులు పారేపల్లి సాయిబాబా నేతృత్వంలో ఆర్యవైశ్య ప్రముఖులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను సంవత్సరం అంతయు జరుపుకొనుటకు నిశ్చయించినందుకు కాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఆర్యవైశ్యుల తరపునుంచి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ పిలుపు మేరకు సంవత్సరం అంతయు ప్రతి నెల 16వ తేదీన పొట్టి శ్రీరాములు 125 వ జయంతి కార్యక్రమంలో భాగంగా పాదచారులకు పుచ్చకాయ ముక్కలు మరియు మజ్జిగ ప్యాకెట్లను పట్టణ ఆర్యవైశ్య సంఘ పెద్దలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు, పరిసే మల్లికార్జునరావు, పులిపాటి సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన ఆర్కే వారియర్స్




**గుడివాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మోటూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తీవ్ర అనారోగ్యంతో బాధపడటంతో ఆ కుటుంబ సభ్యులు ఆర్కే వారియర్స్ ని సంప్రదించగా వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన ఆర్కే వారియర్స్.. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే ఆలోచనతో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేస్తున్నామని, మోటూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వృద్ధుడికి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడడంతో వారి కుటుంబ సభ్యులు మాకు సమాచారం అందజేయగా మా సభ్యులు కరుణ్ కుమార్ రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలియజేశారు. సభ్యుడు కరుణ్ కుమార్ రోజువారి కూలి పని చేసుకునే వ్యక్తి అయినా సరే ఆ పనిని పక్కనపెట్టి ఆ పెద్దాయన ప్రాణాలు కాపాడడానికి ముందుకు వచ్చిన కరుణ్ కుమార్ కి ఆర్కే వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు గాదె చరణ్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

# అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం-ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

● మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

● రెవెన్యూ, గ్రామీణ నీటి సరఫరా విభాగానికి చెందిన సమస్యలే ఎక్కువగా





**జి.కొండూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్క అర్జీని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కమ్యూనిటీ హాలు లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి పలు సమస్యలతో వచ్చిన ప్రజల అర్జీలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వయంగా స్వీకరించారు. వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. ఈ వేదిక లో మొత్తం 89 మంది వారి సమస్యలపై ఆర్జీలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే కొన్ని సమస్యలకు పరిష్కారం చూపారు. అర్జీలను శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతోందన్నారు. ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వారి సమస్యలను సులభంగా పరిష్కరించే విధంగా కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వచ్చిన ప్రతి సమస్యను ఆన్ లైన్ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. దీనివలన సమస్య త్వరగా పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. ప్రజల నుంచి ఎక్కువగా రెవెన్యూ, గ్రామీణ నీటి సరఫరా విభాగంనకు సంబంధించిన సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్, తహశీల్దార్ సిహెచ్. వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ మండల అరుణ, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, మైలవరం నియోజక వర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), అంకెం ప్రియదర్శిని, పటాపంచల నరసింహారావు, పశ్చగోళ్ళ బాలకృష్ణ, సుఖవాసి శ్రీహరి, వివిధ గ్రామాల నుంచి ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాగిత

**పెడన,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** పెడన లో స్థానిక బంగ్లా స్కూల్లో గల భవిత కేంద్రంవద్ద ప్రాంగణంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణముల పంపిణీ బుధవారం జరిగినది. పెడన లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు (దివ్యాంగ విద్యార్థులకు) సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ వారు సరఫరా చేసిన ఉచిత ఉపకరణా నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో కాగిత కృష్ణ ప్రసాద్ విద్యార్థులకు సహాయ పరికరాలు అందించారు. గతంలో ఉచిత ఉపకరణ నిర్ధారణ (మెడికల్ అసెస్మెంట్) క్యాంప్ జరిగినప్పుడు వైద్యులు పరీక్షించి అన్ని ధ్రువ పత్రాలు కలిగిన అర్హులైన 17 మంది దివ్యంగ విద్యార్థులకు వీల్ చైర్స్ ట్రై సైకిళ్ళు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ( మేధో వైకల్యం గల విద్యార్థులకు అభ్యసన ఉపకరణం) వంటివి సమగ్ర శిక్ష , ఆంధ్ర ప్రదేశ్ వారు అలీమ్కో సికింద్రబాద్ వారి సహకారం తో ఏ డి ఐ పి స్కీమ్ ద్వారా సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఉచిత ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం వారు సమగ్ర శిక్ష ద్వారా దివ్యంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ ఫిజియోథెరపీ క్యాంప్ లు ట్యాబ్ లు ద్వారా బోధన రిసోర్స్ పర్సన్ల ద్వారా గృహ సందర్శన విద్య వంటి వివిధ కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా గ ఎడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ యం.ఫణి దూర్జటి మాట్లాడుతూ దాదాపు 1.5 లక్షల విలువ గల ఉపకరణాలను సమగ్ర శిక్ష అందిస్తుందని కావున రాగలిగిన విద్యార్థులను భవిత కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులు ఈ విషయంలో చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెడనఎం ఈ ఓ -1 ఎం వి ఎస్ దుర్గా ప్రసాద్ ఎం ఈ ఓ 2 ఈ వి హరనాథ్ మచిలీపట్నం డి వై ఈ ఓ శేఖర్ సింగ్ , ఎం ఈ ఓ పి సుబ్రహ్మణ్యం బంటుమిల్లి ఎంఈఓ లు బి త్రిపుర సుందరీ దేవి ఎ వెంకటేశ్వర రావు కృతివెన్ను ఎంఈఓ కే ప్రసాద్ సమగ్ర శిక్ష అధికారులుఏ ఎస్ ఓ నగేష్ సీఎంఓ టీ రమేష్ సలపాటి వీర ప్రసాద్ సీరం ప్రసాద్ యక్కల శ్యామలయ్య పలువురు రాజకీయ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ పెడన గూడూరు బంటమిల్లి కృతివెన్ను మండలముల ఐ.ఈ.ఆర్పీలు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులను సన్మానించిన లైన్స్ క్లబ్ ప్రతినిధులు



**కంకిపాడు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంజయ్ మంత్ర ప్రమోషన్ ప్రమోషన్ పై గుంటూరు జిజిహెచ్ కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలోకి బాధ్యతలు చేపట్టిన దుర్గ భవానికి లైన్స్ క్లబ్ కంకిపాడు మండలం అధ్యక్షుడు శ్రీకృష్ణ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే ప్రభుత్వ అధికారులను ప్రజలు ఎప్పుడు గుర్తుపెట్టుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు గోవిందరావు, మద్దుల యుగంధర్, చవట శంకర్రావు, బొప్పుడి శివరామకృష్ణ, భోజన సత్యనారాయణ, ఎం వీరస్వామి, జరుగు శ్రీను, చిమటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



**పెడన,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో బుధవారం నాడు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజాదర్బార్ ను నిర్వహించారు. ప్రజలు మరియు పార్టీ నేతల నుండి ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు ప్రజలు తమ ప్రాంతాల్లో పలు సమస్యల గురించి వినతిపత్రాలు అందజేయగా వీటన్నిటి పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో శలపాటి ప్రసాద్మీరం ప్రసాద్ కట్టా మునీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# పూలే సినిమాను వెంటనే సెన్సార్ అనుమతులు ఇవ్వాలి

● సామాజికవేత్త పెంటి శ్రీనివాసరావు ప్రభుత్వానికి, సెన్సార్ బోర్డుకి విజ్ఞప్తి



**విజయవాడ, ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** సినిమా సామాజిక దృక్పథంతో వాస్తవిక పరిణామాలను చరిత్ర ఆధారాలతో నేటి సమాజానికి కళ్లకు కట్టినట్టుగా చూపించాలనే ఒక మంచి ఉద్దేశంతో :బానిసత్వం కి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది జ్యోతిరావు పూలే జీవిత గాధను, సినిమాగా తయారుచేసిన దర్శకుడు అనంత్ మహదేవన్ రూపొందించి ఏప్రిల్ 11న విడుదలకు సిద్ధమైన నేపథ్యంలో, ఈ సినిమా బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా తీశారనే ఫిర్యాదుల మేరకు సెన్సార్ బోర్డు సినిమా విడుదలకు నిరాకరించిన నేపథ్యంలో బహుజన సంఘాలు మేధావులు విద్యావేత్తలు ప్రతి ఒక్కరూ సెన్సార్ బోర్డు యొక్క వైఖరికి నిరసన తెలుపుతున్నట్టు సామాజిక వేత్త పెంటి శ్రీనివాస్ రావు తెలిపారు. సినిమాను సామాజిక దృక్పథం తో మానవతా విలువలు కూడినటువంటి అంశాలను సమాజంలో చైతన్యం, తెచ్చినటువంటి పూలే దంపతుల యొక్క కథ నిర్మాణం జరిగిన, దానిని కొందరు పనికట్టుకొని ఆంక్షలు పెట్టడం పెత్తందారి వ్యవస్థను మరలా ప్రోత్సహించడమే కాబట్టి ఈ చిత్రాన్ని వెంటనే విడుదల చేసే విధంగా తగు చర్య వెంటనే తీసుకోవాలని సెన్సార్ బోర్డుకి ప్రభుత్వానికి ప్రజా సంఘాలు విద్యావేత్తలు స్వచ్ఛంద సంస్థలు ముక్తకంఠంతో కోరుచున్నాయని ఆయన అన్నారు.

# విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు..





**కాకినాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** పీఆర్ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మావూరి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నిన్న అమరావతిలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 25 లో రాష్ట్ర స్థాయిలో కళాశాలకు చెందిన డి. సాయిలక్ష్మి ఎలక్ట్రానిక్స్ గ్రూపులో 1000కి 982 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకొని కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఏమవుతావని అడుగగా సాయిలక్ష్మి డిగ్రీ పూర్తి చేసి గ్రూప్స్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతానని చెప్పగా మంత్రి తను ఏమి చదివితే అంత ప్రభుత్వమే ఉచితంగా చదివిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సాయిలక్ష్మిని ,వారి తల్లి తండ్రులను ఇంటర్మీడియెట్ బోర్డు కమిషనర్ కృతిక శుక్లా,స్థానిక నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పిల్లి శివ ప్రసాద్, నిరంజన్ కుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

# రెవెన్యూ సేవల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిపెట్టాం

● సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నాం ● క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం

● రీసర్వే కార్యకలాపాలను లక్ష్యాలమేరకు వేగవంత చేస్తున్నాం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, వివిధ అంశాలపై స్పష్టమైన అవగాహనతో సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర భూ పరిపాలన చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ), ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. క్రమబద్ధీకరణ పథకానికి సంబంధించిన జీవో నెం.30 కింద అందిన దరఖాస్తులు, ఇళ్లు లేని పేదలకు ఇళ్ల నిర్మాణం, ఇటీవలి కలెక్టర్ల సదస్సులో గౌరవ ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల అమలు కార్యాచరణ, భూ బదలాయింపులు, 22(ఏ) జాబితాలోని ప్రైవేటు భూములు, అసైన్మెంట్, ఆర్వోఆర్-వెబ్ల్యాండ్ సమస్యలు, రీసర్వే తదితర అంశాలపై సీసీఎల్ఏ జయలక్ష్మి మార్గనిర్దేశనం చేశారు. స్పష్టమైన ప్రణాళికతో రెవెన్యూ అంశాలపై దృష్టిసారించాలని ఆదేశించారు. వీసీలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే మార్గదర్శకాలు, సీసీఎల్ఏ వారి సూచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఆయా అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రీసర్వేకు సంబంధించి పైలట్ కింద 16 గ్రామాల్లో 77 ప్రత్యేక బృందాలు, 16 రోవర్ల సహకారంతో రీసర్వే జరిగిందని.. గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయినందున, తర్వాతి కార్యకలాపాల పూర్తికి కృషిచేస్తున్నామన్నారు. అదేవిధంగా రెండో దశలో 8 గ్రామాల పరిధిలోని 68 బ్లాకుల్లో 68 బృందాలు, 35 రోవర్లతో చేపట్టిన రీసర్వే కార్యకలాపాలను కూడా వేగవంతం చేస్తున్నామని, లక్ష్యాల మేరకు ప్రగతి చూపేందుకు ప్రయత్నిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన నూజివీడు వాసి





**నూజివీడు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** నూజివీడు అన్నవరం గ్రామ వాస్తవ్యుడు రెవ. జంగా. జాన్ వెస్లీ సంగీతంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించారు. విజయవాడ హెూలేల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా 1/ డిసెంబర్ / 2024 న నిర్వహించబడిన ప్రపంచ స్థాయి ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో పాలు పొంది కీబోర్డు వాయిస్తున్న సంగీత కళాకారుల బృందంతో గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. దానిలో రెవ. జంగా. జాన్ వెస్లీని గుర్తించి హైదరాబాద్ మణికొండ లో ఉన్న ద లైఫ్ చర్చిలో 14/ ఏప్రిల్/ 2025 న జరిగిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ కార్యక్రమంలో హెూలేల్ మ్యూజిక్ స్కూల్ ఫౌండర్ పాస్టర్ ఆగస్టిన్ ( దండంగి. వేణుగోపాల్) గారి చేతుల మీదుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేట్ అందజేయగా, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ ప్రతినిధులు శ్రీ ఆనంద్ రాజన్ గారి చేతుల మీదుగా మెడల్ అందుకున్నారు.

# పేద విద్యార్థినిల విద్యకు అండగా నిలచిన చారిటబుల్ ట్రస్ట్

**విజయవాడ, ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** మహంతి అప్పల నరసయ్య మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిట్టినగర్ లంబాడి పేట ఏరియా లో ఉన్న శారద స్కూల్ లో చదువుతున్న గుండముళ్ల సుధారాణి ఇద్దరు ఆడపిల్లలకు టెన్త్ క్లాస్ పుష్పలత మరియు ఎయిత్ క్లాస్ చదువుతున్న జాహ్నవికి ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నామని సహాయం కోరగా మహంతి వాసుదేవరావు హెడ్ కానిస్టేబుల్ కంభంపాటి నాగరాజు సహృదయంతో స్పందించి మహంతి అప్పల నరసయ్య మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ ద్వారా పదివేల రూపాయలు స్కూల్ యాజమాన్యానికి ఇద్దరు ఆడపిల్లల తరపున ఫీజు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కంభంపాటి నాగరాజు మరియు పశ్చిమ నియోజకవర్గ సిపిఐ నాయకులు కొర్ర శివయ్య, ఆశాజ్యోతి క్రైమ్ బ్యూరో నమ్మి కిరణ్ కుమార్, వియ్యపు దేవి శ్రీ చందన యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

● కండక్టర్ ఉయ్యూరు మంగారావు కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన కండక్టర్ ఉయ్యూరు మంగారావు (45) ఇటీవల గాలివాన భీభత్సం కారణంగా ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం జి.కొండూరు గ్రామంలోని మంగారావు నివాసానికి విచ్చేసి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంగారావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) ,ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నంది అవార్డు అందుకున్న బొల్లు వెంకటకృష్ణ గంగాధర్ గురు స్వామి

**కిర్లంపూడి,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** సమాజ హితం కోరి పనిచేసే పలువురు సేవ మూర్తులకు ప్రతి ఏటా ఉగాది పర్వదినాన అందించే ఉగాది నంది అవార్డులు ఈసారి ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ అనే గురుస్వామి సొంతం చేసుకున్నారు. వాస్తవానికి వచ్చి బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ ధర్మవరం గ్రామానికి చెందిన వాడు అయినప్పటికీ మండల కేంద్రం కిర్లంపూడిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా అక్కడ ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ ఎందరో మన్ననలను సొంతం చేసుకున్నారు. అదెలా ఉంచితే దానికి తోడు అందరి బంధువులం అయ్యప్ప సేవకులం అనే స్వచ్ఛంద సంస్థను శబరిమల శ్రీ స్వామి అయ్యప్ప నామకరణంతో ఏర్పాటు చేసి తద్వారా ఏ.బి.ఏ.ఎస్ బృందం సభ్యులు ప్రత్తిపాడు, పిఠాపురం ,పెద్దాపురం, జగ్గంపేట, తుని నియోజకవర్గాల్లో ఎందరో అభాగ్యులను అనాధలను ఆదరిస్తూ వారికి అన్ని విధాల చేయూత అందించి పెద్ద మనుస్సు చాటుకోవడంలో సఫలీకృతమయ్యారు. ఆ సేవలను గుర్తించిన కేంద్ర కమిటీ పెద్దలు ఈ ఏడాది అనగా 2004-2005 నవంబర్ 4 తేదీన శ్రీ దండపాణి గురువు జయంతి వేడుకలుతో పాటు అయ్యప్ప గురు స్వాములను సత్కరించి మరి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడాన్ని దృష్టిలో ఉంచుకొని అందించిన సేవలకు బదులుగా ఈ పురస్కారాన్ని తాను అందుకోనున్నట్లు ఉగాది నంది అవార్డు గ్రహీత బొల్లు వెంకటకృష్ణ గంగాధర్ తెలిపారు.

# కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఐజీ




**కృత్తివెన్ను,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ ఐపీఎస్ బాలాగంగాధర్ కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలకు భాగంగా బుధవారం తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ లో రికార్డ్ పరిశీలించారు ప్రజలకు అందరికి అందుబాటులో మెరుగైన సేవలను అందిచాలని అన్నారు అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని అన్నారు ఎవరైనా చట్ట విరోధమైన పనులు చేస్తే సహించేది లేదని అన్నారు

# టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ



**కంకిపాడు,ఏప్రిల్ 16 (వార్తాప్రభ) :** మండలంలోని కోలవెన్ను గ్రామం ఎన్. టి.ఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి గుర్తింపు కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లంపల్లి కళ్యాణి పార్టీ కార్యకర్తలకు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు కంచర్ల వెంకట్రావు, జోగ ఆదినారాయణ, కుందేటి ఈశ్వర రావు, ఎన్ జగన్, కే శ్రీనివాస్, పి సత్యనారాయణ, శీలం శ్రీనివాస్, తట్టుపూరు సుగుణ రావు, మద్దాలి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188